# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 1 డిసెంబర్ 2023 16 పేజీలు


## సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్




ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

పోలింగ్ సరళిని పరిశీలించిన కేటీఆర్

2వ పేజీలో...

## ప్రశాంత వాతావరణంలో ముగిసిన
# ఎన్నికలు

పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

2లో..



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో ఉదయం నుంచే ఓటర్లు పెద్ద ఎత్తున బారులుతీరి నిలబడి ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 74.87 శాతం మంది ఓటు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల నియోజకవర్గంలో 73.68 శాతం, ధర్మపురి నియోజకవర్గంలో 77.50 శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు.






## ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం అద్భుత ప్రగతి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా యంత్రంగం తరపున చేపట్టిన స్వీప్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

## భారీ మెజారిటీతో గెలవబోతున్నా

2లో...



- తెలంగాణలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలే నా హీరోలు
- ఓటేసిన కరీంనగర్ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు థ్యాంక్స్
- తెలంగాణలో మెజారిటీ స్థానాలు సాధించబోతున్నాం
- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి భారీ మోజారిటీతో గెలవబోతున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం అద్భుత ప్రగతి

మొదటి పేజి తురువాయి..

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను, పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద పాఠశాలలోని 333, 334, స్వశక్తి కళాశాలలోని మోడల్ పోలింగ్ కేంద్రాలు 311, 312, 313, కెడిసిసి బ్యాంకులో ఏర్పాటు చేసిన 144, 145, సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని 189, 190, 191 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న థర్డ్ జెండర్లతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఓటు హక్కును కల్పించినందుకు థర్డ్ జెండర్లు జిల్లా కలెక్టర్‌కు, యంత్రాంగానికి కృతజ్ఞతలను తెలియజేశారు. అంతకుముందు స్వశక్తి కళాశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లు ఓటు వేసిన తరువాత వివిపాట్‌లో స్లీప్‌ను పరిశీలించుకోవాల్సిందిగా



తెలియజేయాలన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీలత, మెప్మాపిడి రవీందర్, డిడబ్ల్యూఓ సరస్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో గెలవబోతున్నా

మొదటి పేజి తురువాయి..

ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించిన ఎన్నికల సంఘానికి అభినందనలు తెలిపారు. పోలీసులకు, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ సరళిని చూస్తే నాకు పక్కా నమ్మకం ఏర్పడిందని, కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా మెజారిటీతో గెలబతోతున్నానని, ఆ నమ్మం నాకుందని అన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలు నా హీరోలు, అంతేగాదు తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఇబ్బందులు సృష్టించిన ధీటుగా ఎదుర్కొంటూ కాషాయ జెండాలు పట్టుకుని ముందుకు సాగుతూ తెగించి కొట్లాడిన కార్యకర్తలంతా నాకు హీరోలు అని అన్నారు. ఎన్నికల్లో పూర్తిగా సహకరించిన మంద కృష్ణ మాదిగతోపాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరికీ నా ధన్యవాదాలు అని, ముఖ్యంగా బీజేపీ పట్ల విశ్వాసం, నరేంద్ర మోడీ పట్ల నమ్మకంతో ప్రజలంతా ఓటు బ్యాంకుగా మారి ఓటేసిన ఓటర్ మహాశయులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. కరీంనగర్‌లో ఓడిపోతాననే అక్రోశంతో అధికార పార్టీ నేతలు అక్కడక్కడా సిబ్బందిపై దుర్భాషలాడినా, కార్యకర్తలపై దాడులు జరిపించేందుకు యత్నించినా మా కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించారని, ఎందుకంటే ప్రపశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలన్నదే లక్ష్యంగా పనిచేశామని అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌పై ఎవరి అభిప్రాయాలు వారివి అని, గతంలో దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ తారుమారయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ సీట్లు వస్తాయనే నమ్మకం మాకుందని, డిసెంబర్ 3న వాస్తవ ఫలితాలు వస్తాయని, ఫలితాలు వెలువడ్డాక ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని జాతీయ నాయకత్వం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, పేదల ఇండ్లను కబ్జా చేసేటోళ్లను, దౌర్జన్యం చేసేవాళ్లపై తప్పకుండా చర్యలుంటాయని, ప్రజలకు అండగా ఉంటామని, కరీంనగర్‌లో ప్రశాంతమైన వాతా వరణాన్ని నెలకొల్పి స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని కొనసాగిస్తామని అన్నారు.

# సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్





మొదటి పేజి తురువాయి..

**- నామాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి కెకె**

**- సిరిసిల్లలో 73.42 శాతం పోలింగ్ నమోదు**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 30, ప్రభాతవార్త :** సిరిసిల్ల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించాయి. గురువారం నియోజకవర్గ పరిధిలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంబం కాగా 5 గంటలకు ముగిసింది. ఉదయం నుంచి చాల చోట్ల పోలింగ్ మందకొండిగా సాగగా మధ్యాహ్నం సమయంలో ఓటు వేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడం కనిపించింది. పోలింగ్ ముగిసే ఐదు గంటల సమయానికి 73.42 శాతంగా పోలింగ్ నమోదైంది. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఉత్సాహంగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు పోలింగ్ సరళిని పరిశీలించారు. సిరిసిల్ల పట్టణంలో బైక్‌పై వెళుతూ పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటర్లతో మాట్లాడుకుంటూ వెళ్ళారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి దంపతులు, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌లు పట్టణంలోని శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని పలు చోట్ల పోలింగ్ ముగిసే సమయానికి అదిక సంఖ్యలో ప్రజలు ఓటు వేయడానికి బారులు తీరడంతో వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ, బిఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్, స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్‌తో పాటు మొత్తం 21 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారు. ఇందులో ప్రధానంగా కెటిఆర్, కెకెల మధ్య పోటీ నెలకొంది. ఈసారి ఓటర్ల నాడి అంతుచిక్కకుండ ఉంది. ఎవరికి ఓటు వేస్తారో తెలియని పరిస్థితి కనిపించింది. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు, వృద్దులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 287 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు భారీ భద్రత చర్యలు చేపట్టారు. మొత్తం మీద చిన్న చిన్న ఘటనలు మినహ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎంలను తంగళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో భద్రపర్చనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోఇ కాన్ఫరెన్స్ హల్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సాదారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సోన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు విని సాహు, ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండ స్వామిలు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు.






# ధర్మారంలో దొంట ఓటు నమోదు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ధర్మారం మండలం బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల్ కో ఆర్డినేటర్ ఆకారి సత్యం అదే గ్రామంలోని 158 పోలింగ్ బూత్‌లో ఓటు వేసి వేళికి అంటించిన సిరా చేరిపివేసి మళ్లీ ధర్మారంలోని 134 పోలింగ్ బూత్‌లో రెండవ సారి ఓటు వేశాడు. ధర్మారం పోలింగ్ కేంద్రం బయట కాంగ్రెస్ నాయకుడు ఓరెం చిరంజీవి అతనిని గుర్తించి క్రాస్ వైరిఫై చేసుకొని ఎన్నికల కమీషన్‌కు సంబంధించిన ఫిర్యాదుల యాప్ సివిజిల్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎన్నికల అధికారులు వనపర్తి వెళ్లి అక్కడ అతను వేసిన ఓటు చెక్ చేసుకొని, ధర్మారంలో 134 బూత్‌లో చెక్ చేశారు. రెండు చోట్లా ఓటు వేసినట్లు నిర్ధారించుకున్న ఎన్నికల అధికారులు ధర్మారం పోలీసు స్టేషన్‌లో ఆకారి సత యంపై ఎన్నికల అక్రమాల ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి చలపతి రావు ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ ఆకారి సత్యంపై 171 ఎఫ్ నమోదు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

మొదటి పేజి తరువాయి...

ఓటర్లను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా, ప్రజల్లో ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లా మొత్తంగా మహిళా, దివ్యాంగుల,యువతకు సంబంధించిన మోడల్ పోలింగ్ కేంద్రాలు 36 ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కాగా గురువారం ఉదయం 7 గంటల కల్లా ధరూర్ క్యాంపులోని పోలింగ్ బూత్ నెం.177లో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి వెళ్లి,మొదటగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వివరించారు. ఇక పోలింగ్ ప్రక్రియను నిరంతరం క్షణక్షణం పర్యవేక్షణ గావించడానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గం వారిగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేసి పర్యవేక్షణ గావించడం జరిగిందని,ఏ చిన్న లోటుపాట్లు ఉన్నా కూడా వెంటనే గుర్తించిన అధికార యంత్రాంగం ఎప్పటి కప్పుడు సరిచేయడం జరిగిందని పేర్కొన్నారు. 234 మంది మైక్రో అబ్జర్వర్లను నియామకం గావించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జగిత్యాల జిల్లాలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అందరి సహకారంతో విజయవంతం చేయగలిగామని, ఇందుకుగాను సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో ఏర్పాటుచేసిన జిల్లా వెబ్ కాస్టింగ్ కేంద్రాన్ని, మీడియా మానిటరింగ్ సెల్‌లను సందర్శించి పోలింగ్ ప్రక్రియలను కలెక్టర్ పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిల్లోని టీమ్‌లకు పలు సూచనలు అందిస్తూ, పోలింగ్ విజయవంతం చేశారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, హెచ్.బసవ రాజేంద్ర,పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్‌లు ఎన్నికల నిర్వహణ తీరుపై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో ప్రశాంతంగా ఎన్నికలు

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిర్వహిస్తున్న శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్ర్యంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు,ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.



# ఓటర్లలో వెల్లివిరిసిన చైతన్యం...

- ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరిన ఓటర్లు
- స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగం
- జిల్లాలో 74.87 శాతం ఓట్లు పోలింగ్
- కొన్ని ప్రాంతాలలో ఈవిఎంలు మోరాయింపు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :











ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లలో చైతన్యం వెల్లివిరియడంతో 74.87 శాతం పోలింగ్ ప్రశాంతంగా వాతావరణంలో పూర్తి అయింది. జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉన్నాయి. అందులో జగిత్యాల,కోరుట్ల, ధర్మపురి,నియోజక వర్గాలు ఉన్నాయి. జగిత్యాల నియోజక వర్గంలో ఓటర్లు 2, 31,468, అందులో మగ 1,11,720, ఆడ 1, 19, 7,28, , కొరుట్ల 2, 40.855, , మగ 1,15,07, ఆడ 1,25,824, , ధర్మపురి 2, 26,880, మగ 1,11, 172, ఆడ1, 15, 702 మం ది ఓటర్లు ఉన్నారు. ఈ మూడు నియోజక వర్గాలలో మొత్తం 732 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. జగిత్యాల నియెకవర్గంలో పోలింగ్‌బూత్‌లు 254, పిఓలు 305, ఏపిఓలు 305, ఓపిఓలు 610, కోరుట్ల నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లు 262 , పిఓలు 314, ఏపిఓలు 314, ఓపిఓలు 628, ధర్మపురిలో నియోజక వర్గంలో పోలింగ్ బూత్‌లు 216, పిఓలు 130, ఏపిఓలు 259, ఓపిఓలు 610 మంది ఎన్నికల సిబ్బంది ఉన్నారు. కాగా అయా నియోజక వర్గాలలోని బూత్‌లలో ఉదయం 6 గంటలకే ఆయా పార్టీల పోలింగ్ ఎజెంట్‌ల మద్య ఎన్నిక సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించి ఉదయం 7 గంటలకు పోలింగ్ పక్రియ ప్రారంభించినారు. ఉదయం నుండి జగిత్యాల, కోరుట్ల ,ధర్మపురి నియోజక వర్గాలలో ఓటర్లు భారులు తీరినారు. ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో ఉదయం 7 నుండి మద్యాహ్నం 1 ఓటర్లు పోలింగ్ బూత్‌ల భారులు తీరినారు. అనంతరం సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు బూతుల వద్ద క్యూ లైన్లలో భారులు తీరినారు. కాగా జగిత్యాల జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవిఎంలు మోరాయించాయి. రాయికల్ మండలంలో రాయికల్ టౌన్ 26 పోలింగ్ స్టేషన్ నెంబర్ ధర్మపురి 39, పిఎస్, మెట్‌పల్లి 208 పిఎస్ , జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ లో 133, 134, పిఎస్‌లలో జగిత్యాల అర్బన్ హబ్సి పూర్, నర్సి ంగాపూర్, కథలా పూర్ మండలం భూష ణ్‌రావుపేట్, ఇబ్రహిం పట్నం హైస్కూల్‌లో , జగిత్యాల పట్టణం అటవిశాఖ కార్యాల యంలో, ఇస్లాంపూర బూత్‌లలో ఉదయం మిషన్ ప్రారంబించగానే ప్రారంభం కావడం లేదు. 20 నుండి 40 నిమిషాలు కోన్ని ప్రాంతాలలో , లక్ష్మీపూర్ లో 1 గంట 15 నిమిషాలు ఈవిఎంలు మోరయించాయి.అలాగే గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో సుమారు 1200 ఓట్లు ఉండగా ఒకే ఈవిఎం ఉండడంతో ఓటర్ల మద్య తోపులాట జరిగింది. ఇట్టివిషయం పోలీసులకు తెలియడంతో జగిత్యాల డిఎస్పి వెంకట స్వామి సంఘటన స్థలం చేరుకోని ఓటర్లకు సర్ది చేప్పడంతో ఓటర్లు శాంతించారు.అనంతరం సజావుగా పోలింగ్ కొనసాగింది. అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల మద్య నినాదాల చేసుకోగా పోలీసులు జోక్యం చేసుకోగా శాంతించారు. కాగా ఉదయం 7 నుండి 9 వరకు పోలింగ్ శాతం జగిత్యాల 11.74, కొరుట్ల 11.83, ధర్మపురి 8.08 మొత్తం 10.82,అలాగే ఉదయం 9 నుండి 11 వరకు పోలింగ్ శాతం జగిత్యాల 28.15,, కొరుట్ల 23.02,, ధర్మపురి 21.03 మొత్తం 22.50, అలాగే ఉదయం 11 నుండి 1 వరకు పోలింగ్ శాతం జగిత్యాల 46.57,, కొరుట్ల 46.14, ధర్మపురి 45.07 మొత్తం , 46.14 , అలాగే, మద్యాహ్నం 1 నుండి 3 వరకు పోలింగ్ శాతం జగిత్యాల 57.28, కొరుట్ల 56.17 ధర్మపురి 62.66 మొత్తం 58.64, అలాగే మద్యాహ్నం 3 నుండి 5వరకు పోలింగ్ శాతం జగిత్యాల 73,54, కొరుట్ల 73.68, ధర్మపురి 77.05 మొత్తం 74.87, శాతం ఓట్లు పోయయ్యియి, ప్రధాన పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ జీవన్ రెడ్డి కుంటుంబసభ్యులతోని వెల్లి పాత బస్టాండ్‌లో గల బాలుర జూనియార్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్ తన కుంటుంబ సభ్యులతో అంతర్‌గాంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి బోగ శ్రావణి తన కుటుంభ సభ్యుతో పురానిపేట పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఎమ్మెల్సి ఎల్ రమణ తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కు విని యోగించుకున్నారు. మాజి మంత్రి రాజేశం గౌడ్ కుటుంభ సభ్యులతో అంతర్‌గాంలో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. జగిత్యాల జిల్లాలో జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో గట్టి పోలిస్ బందోబస్తూ ఏర్పాటు చేయగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయా సంఘటనలు జరుగకుండా సజావుగా,శాంతియుత వాతావారణంలో ఎన్నికలు పూర్థి అయ్యాయి

## ప్రశాంతంగా ముగిసిన శాసనసభ ఎన్నికలు

టేకుమట్ల నవంబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారాణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ మంజుల తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా మండలంలోని 24 గ్రామ పంచాయితీలలో 28 పోలింగ్ బూత్‌లలో మొత్తం ఓటర్లు 21715 ఉండగా తమ ఓటు హక్కును 19045 మంది సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో మొత్తం పోలైన ఓటర్ల శాతం 87.70% శాతం పోలయిన్నాయి అని, మండలంలో ట్రాన్స్ జెండర్స్ లేరని మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ మంజుల తెలిపారు. మండలానికి వచ్చిన ఎన్నికల నిర్వహణ సిబ్బంది ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా విధులు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేసి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది ద్వారా సేవలు అందించారు. మండల వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ బూతులలో సాంకేతిక లోపం లేకుండా చూసుకోవాలని మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ మంజుల ఆదేశాలు జారీ చేశారు.



## నేరాలు-దారుణాలు

## మస్కట్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాఘవపట్నం వాసి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన సిగిరి తిరుపతి(39) అనే యువకుడు మస్కట్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.కాగా ఈనెల 28 మంగళవారం రోజున రోడ్డు ప్రమాదంలో తిరుపతితో పాటు నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.మృతునికి భార్య రేణుక,తరుణ్ 12 సంవత్సరాలు,అజయ్ 10 సంవత్సరాలు, ఇద్దరు కుమారులు, తండ్రి పోషమల్లు తల్లి ఎల్లవ్వ ఉన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామంలోని ప్రజలు కన్నీరు పర్వంతమయ్యారు.

## విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన గాడిచెర్ల అజయ్ కుమార్(14)అనే బాలుడు తన పొలం వద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై మృతిచెం దినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ గురువారం తెలిపారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం గంగిపల్లి గ్రామా నికి చెందిన మృతుడి అజయ్‌కుమార్ 9వ తరగతి చదువుతున్నాడు. ఎన్నికల సందర్భంగా పాఠశాలకు సెలవు ఇవ్వండంతో తన తాతయ్యతో కలిసి వ్యవసాయ పొలం వద్ధకు వెళ్లారు. కరెంటు స్విచ్ వేయగా మోటర్ పంపు వద్ధ నల్లి ఊడిపోయిందని అజయ్‌కుమార్ పట్టుకోగా ప్రమాదవశాత్తు మోటర్‌కు విద్యుత్ రాగా షాక్‌కు గురై బాలుడు అక్కడిక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ పభ్రుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. అజయ్‌కుమార్ తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతిచెందగా అనాధగా మిగిలిన అజయ్‌కుమాను ఇదే గ్రామానికి చెందిన బి.శ్రీనివాస్ దత్త పుత్రునిగా తీసుకున్నాడు. శ్రీనివాస్‌కు గత కొన్ని ఏళ్ల తర్వాత ఆయనకు పిల్లలు పుట్టినప్పటికి దత్త పుత్రుడు అజయ్‌కుమార్‌ను కుటుంబ సభ్యులు చాల బాగా చూసుకునేవారని గ్రామస్థులు తెలిపారు. అజయ్‌కుమార్ మృతిచెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రుల, బంధువుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న గూడూరు అభ్యర్థులు

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త





గూడూరు మండలం నుండి మానుకోట అసెంబ్లీ నియోజవర్గ ఎమ్మెల్యే ఎన్నికల బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులు గురువారం తమ స్వగ్రామాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిజెపి నుండి బరిలో ఉన్న మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన జాటోతు హుసేన్‌నాయక్ అదే గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న గూడూరుకు చెందిన స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ పట్టణంలోని చంద్రూగూడెం ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కోరుట్లలో నియోజకవర్గంలో.. ప్రశాంత వాతావరణంలో ముగిసిన పోలింగ్

## 73.68శాతం నమోదైన ఓటింగ్

కోరుట్ల, ప్రభాతవార్త





అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణలో ఎన్నికలు ముగిసాయి. కోరుట్ల నియోజకవర్గంలో 2,40,855 ఓటర్లుండగా, అందులో పురుషులు 1,15,027, మహిళలు 1,25,824, ట్రాన్స్ జెండర్స్ 4గురు ఉండగా, కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం సాయంత్రం 5గంటల వరకు 73.68 శాతంలో 1లక్ష 77వేల 461 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మొత్_ం 262పోలింగ్ స్టేషన్లుండగా అందులో కోరుట్ల పట్టణంలో 54, మండలంలో 35, మెట్పల్లి పట్టణంలో 47, మండలంలో 39, ఇబ్రహీంపట్నంలో 37, మల్లాపూర్లో 50పోలింగ్ కేంద్రాలున్నాయి, 20రూట్స్ లలో ఎప్పటికప్పడు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించారు. మెట్పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్కుమార్, ఎమె ్మల్యే విద్యాసాగర్రావు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, కోరుట్లలో కాంగ్రెస్ అభ ్యర్థి జువ్వాడి నర్సింగరావు, నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శ్రీధర్రావులు తమ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా కేంద్రాలను బీఆర్ఎస్ సంజయ్కుమార్, కాంగ్రెస్ నర్సింగరావు, బీజేపీ ధర్మపురి అరవింద్లు పరిశీలించి, ఓటరు సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది వికలాంగులకు, నడవలేని వారికి వీల్చేర్ సహాయంతో కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించే అవకాశం కల్పించారు. సుమారు కోరుట్ల నియోజకవర్గంలో 10వేలకు పైగా కొత్త ఓట్లు నమోదయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందంగా ఉంది -కవల పిల్లలు

తాము మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఆనందంగా ఉందని పట్టణానికి చెందిన కవల పిల్లలు తనుజ, తన్మయలు అన్నారు. తాము పాఠశాలలో మాక్ పోలింగ్లో పాల్గొనగా, అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని, నిజాయితీగా, నిర్వార్థంగా ఓటు వేశామన్నారు.





### మొదటి సారి ఓటు వేశాం -అక్కచెల్లెలు

18సంవత్సరాల నిండిన మొదటి సారి ఈ



అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిం చడంతో ఓటు హక్కును వినియోగిం చుకున్నట్లు ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అక్కా చెల్లెల్లు తేజశ్రీ, సుభశ్రీలు అన్నారు. ఎన్ని కల కేంద్రంలో తాము విధిగా ఓటు వేయగా, చాలా త్రిల్లింగ్గా ఉందన్నారు

# కోరుట్ల వార్త



## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటల నుండి పెద్ద ఎత్తున ఓటర్లు పోలీంగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 8288 మంది ఓటర్ల ఉండగా 7 బూత్లలో 6205 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, 74.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తన స్వంత గ్రామమైన రుద్రంగిలో కాంగ్రెస్ అభ్యర్తి ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్తి చల్మెడ లక్ష్మీనరసింహరావు, బీజేపీ అభ్యర్తి వికాస్రావు, బీఎస్పీ అభ్యర్తి గోలి మోహన్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్లను పరిశీలించారు. మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టరర్ ఆకుల గంగారం, సర్పంచ్ తర్రె ప్రభలత, ప్రజాప్రతినిధులు, ఓటర్లు ఓటు హకును వినియోగించుకున్నారు.

## ఎన్నికలు ప్రశాంతం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :





మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మండలంలోని ఆయా గ్రామాలలో స్వల్ప కలహాలతో ప్రశాంతంగా ముగిశాయి. యువత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యాన్ని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ బూతుల దగ్గర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి మండలంలలో 22 పోలింగ్ బూతులలో ఉదయం నుండి ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధూళికట్ట గ్రామంలో మహిళా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల్లో ఉదయం మందకూడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం పోలింగ్ శాతం పెరిగింది. సుల్తాన్పూర్ గ్రామంలో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్రావు,ఎలిగేడు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,సర్పంచి సింధుజ,వైస్ ఎంపిపి బుర్ర వీరస్వామి గౌడ్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డిసెంబర్ 3న జరిగే ఫలితాలపై అన్ని పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది ఎవరికి వారే మేమే గెలుస్తామనే భీమతో రాజకీయ పార్టీల నాయకులు చెప్పుకుంటున్నారు. ఆదివారం ఎవరికి విజయం వరిస్తుందో వేచి చూడవలసింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఎలిగేడు మండలం శివపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్లో సతీ సామేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వా దంతో ఎవెమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతా నన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

జూలపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా కొనసాగింది.గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమై పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూలపల్లి మండలం జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ తన సొంత గ్రామమైన తేలుకుంట గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వయోవృద్ధులు,వికలాంగులను వీల్ చైర్ పై పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తీసుకువెళ్లారు. వృద్ధులు వికలాంగులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగంచుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి చిలుక ఆనంద్

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కుమ్మరి కుంట గ్రామానికి చెందిన చిలుక ఆనంద్ ఇటీవల కాలంలో ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దపల్లి నియోజకవర్గంలో తన సొంత గ్రామామైన కుమ్మరి కుంట గ్రామంలో భారత రాజ్యాం గం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# భారత్ నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు!



**న్యూఢిల్లీ,నవంబరు 30 :** శత్రు జలాంతర్గములను ఎదుర్కొనేందుకు నౌకదళానికి అదనపు శక్తి లభించింది. మూడు సరికొత్త యుద్ధ నౌకలు నేడు నౌకదళానికి అందుబాటులోకి వచ్చాయి. భారత నౌకదళంచేతికి యాంటి సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉప యోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్ యార్డులో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్ఎస్ మహె, ఐఎన్ఎస్ మల్వాన్, ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌక నిర్మాణ సంస్థ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఎఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎ గన్స్, 12.7 ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతినౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటలకు 25 నాట్స్ (45 కిలో మీటర్లు) వేగంగా ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈనౌకలో 57మందిసిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్య లున్నా.. ఈనౌకలను తాము నిర్ణీత ధరకే అంద జేశామని పేర్కొన్నారు.

**భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..**

మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చు కోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఒకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ గురువారం అమోదం తెలిపింది. భారత్ వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది.

156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలిక్పార్లు ఐఎఎఫ్‌కు కేటాయించ నున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)కు చెందిన ఎస్‌యూ–30ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీ యంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్–1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభి వృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నారు.



## బందీలు విడుదలవుతున్న వేళ.. హమాస్ చెరలో

# 10 నెలల చిన్నారి మృతి!

**కివ్, నవంబరు 30:** రెండువైపులా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్–హమాస్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో మారు పొడిగించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'బందీలను విడుదల కోసం మధ్యవర్తుల ప్రయత్నాల నేపథ్యంలో కాల్పుల విరమణ కొనసా గుతోంది' అని పేర్కొంది. గడువు పూర్తి కావడానికి కొద్ది నిమిషాల ముందు ఈ ప్రకటన వెలువడింది. అయితే ఆ ఒప్పందం గురించి మాత్రం ఏ వివరాలు వెల్లడించలేదు. శుక్రవారం వరకు ఈ సంధి కొన సాగుతుందని ఖతార్ తెలిపింది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపి దాదాపు 240 మందిని హమాస్ కిడ్నాప్ చేసింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఆ పిల్లల్లో 10 నెలల చిన్నారి మృతి చెందినట్లు హమాస్ తాజాగా ప్రక టించింది. ఆ పిల్లాడితో పాటు అతడి తల్లి, నాలు గేళ్ల సోదరుడు కూడా చనిపోయినట్లు తెలిపింది. ప్రస్తుత కాల్పుల విరమణకు కొద్దిరోజుల ముందు గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో వీరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. హమాస్ ప్రకటనలో వాస్తవాలను అంచనా వేస్తున్నట్లు ఇజ్రా యెల్ వెల్లడించింది. 'గాజాలోని బందీల భద్రతకు హమాస్‌దే పూర్తి బాధ్యత. హమాస్ చర్యలు తొమ్మిది మంది చిన్నారులతో సహా బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి' అని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ చిన్నారి తొమ్మిది నెలల వయసులో బందీగా మారాడు.

## అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ కన్నుమూత

**వాషింగ్టన్, నవంబరు 30:** అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ (100) కన్ను మూశారు. నోబెల్ శాంతిబహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రి పనిచేశారు. అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్‌ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్య తను నిర్వర్తించారు. కనెక్టికట్‌లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మ నీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 యేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సత్సంబంధా లను ఉపయోగించుకొని అక్కడి సమాచారాన్ని నిక్సన్ వర్గాలకు చేరవేసేవారు. వియత్నాం యుద్ధా నికి ముగింపు పలుకుతానని ప్రకటించి అధికారం లోకి వచ్చిన నిక్సన్, ఆయన్ను జాతీయ భద్రతా సలహాదారు హోదాలో శ్వేతసౌధానికి ఆహ్వానిం చారు. 1973లో విదేశాంగ బాధ్యతలూ స్వీకరించి అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్ర వేశారు. అరబ్–ఇజ్రాయెల్ వివాదాన్ని పరిష్కరించడంలో కిసింజర్ కీలక పాత్ర పోషించారు. దాదాపు 32 రోజుల పాటు జెరూసలెం, డమస్కస్ మధ్య నిరంతర పర్యటనలు చేస్తూ, సిరియా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికారు.

# పట్టపగలు మహిళా టీచర్ కిడ్నాప్

**హాసన్(కర్ణాటక), నవంబరు 30:** రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో పట్టపగలు 23 ఏళ్ల మహిళా టీచర్‌ను దుండగులు ఎస్‌యువిలోకి బలవంతంగా ఎక్కించి కిడ్నాప్‌చేసిన వైనం కలకలం సృష్టించింది. సిసిటివి విజువల్స్ చూస్తుంటే ఈ కిడ్నాప్ ఎంతో గగుర్పాటుకు గురిచేసింది. హసన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు స్పందించి గాలింపు చేపట్టారు. మహిళా టీచర్ సమీపంలోనే ఎస్‌యు విని నిలిపిఉంచిన దుండగులు అటుగా ఎదురు వస్తున్న ఒక దుండగుడు మరోఇద్దరు కలిసి మహిళా టీచర్‌ను కిడ్నాప్‌చేసారు. మహిళాటీచర్‌పేరు అర్పిత అని తేలింది. ఆమె తల్లి ఈ కిడ్నాప్‌పై స్పందించి సమీప బంధువు రాము అనే యువకుడు ఈ దురాగ తానికి పాల్పడినట్లు తెలిపింది. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలిసిమెలిసి ఉన్నారని కొంతకాలం నుంచి దూరంగా ఉంటుండటంతో సహించలేక రాము ఈ దురాగతానికి ఒడిగట్టాటని తెలిపింది. కిడ్నాప్‌పై స్పందించిన పోలీసులు మూడు గాలింపు బృందాలను రంగంలోనికి దించారు. మహిళ ఒక స్కూలులో పనిచేస్తోంది. స్కూలు మూసివేసిన తర్వాత తిరిగి వస్తున్న తరుణంలోనే ఈ కిడ్నాప్ జరిగింది.

కనకదాస జయంతం సందర్భంగా కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈక్ర మంలో అటుగా వస్తున్న అర్పితను వెంబడిస్తూ ఒక దుండగుడు కనిపించాడు. మరొక వ్యక్తి పక్కనే నిలుచుని ఉండటం, ఎస్‌యువి నెమ్మదిగా వచ్చి అక్కడ ఆగి ఉండటం ఆ తర్వాత డోర్ తెరిచి ఆమెను అందులోకి బలవంతంగా తోసివేయడం సిసిటివిలో రికార్డు అయింది. పోలీసులు క్రైమ్ సీన్‌ను సందర్శించి స్థానికులను కొంత సమాచారం కోసం వాకబుచేసారు.

# రేపు అఖిలపక్ష సమావేశం

### 32 పెండింగ్ బిల్లులపైనే ఎన్డీయేపక్షం ఫోకస్

**న్యూఢిల్లీ,నవంబరు 30:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు వచ్చేనెల నాల్గవ తేదీనుంచి ప్రారంభిం చనున్నదున డిసెంబరు 2వ తేదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయిం చింది. ఈ శీతాకాల సమావేశాల్లోనే కీలక బిల్లుల ముసాయిదాలపై చర్చించి ఆమోదింపచేసుకు నేందుకు అధికార ఎన్డీయే యోచనచేస్తుంటే ప్రతిపక్షాలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సార్లు సభల సమావేశాలుంటాయి. డిసెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయని ఇప్పటికే అధికారికంగా ప్రకటిం చారు. ఈలోపు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని పార్టీను సంప్రదించి సమన్వయంతో చర్చలు జరిపి కీలక బిల్లులు ఆమోదింపచేసుకోవాలని అధి కార బిజెపి యోచిస్తోంది. వీటిలో కొన్ని బ్రిటిష్ కాలంనాటి చట్టాలస్థానంలో వచ్చే కొత్త బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదింప చేసుకు నేందుకు శీతాకాల సమావేశాలు ఇపుడు వేదిక అవు తున్నాయి.పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఇందుకు సంబంధించి శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ పార్టీల సీని యర్ నాయకులతోపాటు రాజ్‌నాథ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్ తదితరులు హాజర వుతారు.

# కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు

## ఏడుగురు కార్మికులు మృతి

**గాంధీనగర్, నవంబరు 30 :** కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ స్టోరేజీ ఈ ట్యాంకులో మంటలు చెలరే గాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మి కులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడి దగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు.



# తమిళనాడులో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబరు 30:** తమిళనాడులో చెన్నైతో సహా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తు న్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరే దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెన్నైలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, చెంగల్ పట్టు, రాణిపేట్, కంచిపురం జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అదే విధంగా తిరువళ్లూర్ లోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో బుధవారం రాత్రి కూడా భారీ వర్షం నమోదైంది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్‌లోని అనేక వీధులు దాదాపు మోకాళ్ల లోతు నీటితో నిండిపోయాయి. వర్షానికి సంబంధిం చిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 2, 3 తేదీల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ తమిళనాడులోని 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

## పన్నూ హత్య కుట్ర కేసు..

# భారత్ వ్యక్తిపై అమెరికా అభియోగాలు



**వాషింగ్టన్, నవంబరు 30:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిక్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొద్దిరోజుల క్రితమే తెలిసింది. ఈ హత్య కుట్రలో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తి ప్రమేయం ఉందంటూ తాజాగా అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. 'సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని బహిరంగంగా ప్రచారం చేసే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుడిపై న్యూయార్క్‌లో హత్యకు కుట్ర జరిగింది. ఈ నిమిత్తం నిందితుడికి భారత్‌నుంచి ఆదేశాలు అందాయి' అని యుఎస్ జస్టిస్ విభాగం అభియో గాలు మోపించింది.

అయితే ఈ అభియోగ పత్రాల్లో పన్నూ పేరును ప్రస్తావించలేదు. నిఖిల్‌గుప్తాను ఈ యేడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అదుపులోకి తీసు కున్నారు. అతడికి తమకు అప్పగించాలని ఆదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ కేసును తాము పరిశీలిస్తున్నామని, ఈ హత్యకోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని భారత వర్గాలు పేర్కొన్నాయి. ఈ హత్య కుట్రలో అతడి ప్రమేయం లేకపోవడంతో అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని వ్యాఖ్యానించాయి. ఈ కేసుల కారణంగా అమెరికా–భారత్ మధ్య సంబంధాలు దెబ్బతినకుండా సంప్రదింపులు జరు గుతున్నాయని తెలిపారు. అలాగే అవసమైతే, గుప్తాకు న్యాయ సాయం అందిస్తామన్నాయి. ఇక ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్టంగా 20యేళ్ల జైలుశిక్షపడనుంది. పన్నూ హత్య కుట్రను అగ్రరాజ్యం భగ్నం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా అధికా రులు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు గతంలో కథనాలు వెలువడిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ఘటనపై అమె రికా ఎఫ్‌బిఐ దర్యాప్తు చేస్తున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. దీనిపై అప్పుడు భారత విదేశాంగ స్పందించింది. 'భారత్–అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాఇ. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్లు, ఉగ్రవా దులు, వారి మధ్య సంబంధాలు తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచార మిచ్చారు. 'ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేశాం. దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా భారత్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది' అని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

# పోలీస్ స్టేషన్ నుండి విడియోకాల్

## రూ.3.7 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**బెంగళూరు, నవంబరు 30:** మన దగ్గర సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. వేలు, లక్షలే కాదు కోట్లు కొట్టేసే రేంజ్‌కి సైబర్ మోసగాళ్లు ఎదిగిపో యారు. ఎదుటోడి వీక్ పాయింట్ మీద దెబ్బ కొడుతూ వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా కోట్లు గుంజేస్తున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ ఉన్నతోద్యోగి దగ్గర్నుంచి అక్ష రాలా మూడు కోట్ల డెబ్బై లక్షలు గుంజేశారు. ట్రాయ్ అధికారులు, సిబిఐ అధికారులు, ముంబై పోలీసుల పేరిట బెదిరించి భారీ మొత్తం కొట్టేశారు. మేం టెలికాం రెగ్యులేటరీ అధికారులం, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డ్‌ను దుర్వినియోగం చేశారంటూ బాధితుడికి ఫోన్‌కాల్ వెళ్లింది. చట్టవిరుద్ధమైన ప్రకటనలను ప్రచారం చేశారంటూ ఆయన్ను భయ పెట్టారు. ఆ తర్వాత ముంబై పోలీస్ విభాగానికి చెందిన సీనియర్ ఆఫీసర్ మీతో మాట్లాడతారంటూ ఫోన్‌కాల్‌ను మరొకరికి షిఫ్ట్ చేశారు. మీరు విచారణ కోసం ముంబై, ఢిల్లీ రావాల్సి ఉంటుంది. మిమ్మల్ని అరెస్ట్ చేసే అవకాశమూ ఉందని హడలగొట్టారు. మేము చెబుతుంటే మీకు ఆషామాషీగా ఉందను కుంటాకదా, లైట్ తీసుకుంటే మీరే ఇబ్బంది పడ తారు. మేం చెప్పేది మీరు నమ్మడం లేదనుకుంటా. అయితే ఇదిగో చూడండి అంటూ ఓ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనకు వీడియో కాల్ చేశారు. ఆ వీడియో కాల్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగికి ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులు కనిపించారు. వారంతా తమ ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీని చూపించారు. మీరు అరెస్ట్ కావద్దంటే మేం చెప్పినంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాల వివరాలు పంపించారు. దీంతో బాధితుడు నవం బర్ 21 నుంచి 23 తేదీల మధ్య ఆ ఖాతాలకు డబ్బును పంపించాడు. ఆ తర్వాత గానీ తాను మోసపోయానని ఆ పోలీస్‌స్టేషన్ అంతా సెట్టింగ్ అని, ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీ ఫేక్ అని ఇన్ఫోసిస్ ఉద్యోగికి తెలియలేదు. దీంతో నవంబర్ 25. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటి యాక్ట్, ఐపిసి సెక్షన్లు 419, 420 కింద సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.3 కోట్లకు పైగా మొత్తం కావడంతో కేసును సిఐడికి ట్రాన్స్ ఫర్ చేయాలని నిర్ణయించారు. బాధితుడు ఏయే ఖాతాలకయితే నగదు పంపించాడో ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు బ్యాంకు అధికారుల సాయం కోరు తున్నారు. మీకుకూడా ఇలాంటి కాల్స్‌వస్తే స్పందిం చవద్దని అధికారులు ప్రజలను కోరుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచి స్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పెద్ద స్థాయిలో ఉన్న ఉద్యో గినే బురిడీ కొట్టించారంటే ఈ కేటుగాళ్లు మామూలోళ్లు కాదు మరి.

# చిరంజీవి ఆరోగ్యబీమాను దేశవ్యాప్తంగా అమలుచేస్తాం

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



**వాయనాడు, నవంబరు 30:** రాజస్థాన్‌లోని తమ పార్టీప్రభుత్వం ప్రవేశపెట్టిన చిరంజీవి ఆరోగ్య పథకానికి మంచి గుర్తింపు లభించిందని, నిరుపేద లకు అత్యంత విలువైన వైద్యసౌకర్యాలు అందా యని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా చిరంజీవి ఆరోగ్యపథకం అమలు చేస్తామని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదేవిధమైన అనేక పథకాలనుకూడా అధికారంలోనికి వచ్చినవెంటనే అమలుకు తెసానతమన్నారు. సుల్తాన్ బాథేరిలోని ఒకప్రైవేటు ఆసుపత్రిని కొత్తబ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ ఈసందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యపథకంవల్ల నిరుపేదలు విలువైన సేవలు పొందుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యవ్యవస్థను ప్రక్షాళన చేయా ల్సిన అవసరం ఉందన్నారు. కారుచౌక ధరలకే ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేటట్లు జాతీయ స్థాయిలో ఒక పథకం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.


రాజస్థాన్‌లో తాము ఇదే తరహా కృషి చేసామని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2024లో మేం అధికారంలోకి వస్తే ఇలాంటి అన్ని పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో అమలుచేసిన చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను ప్రశంసించింది. దేశం మొత్తానికి ఈ పథకం ఒక మోడల్‌గా పని చేస్తుందని వెల్లడించింది.

మెడికల్ కవరేజిని 50 లక్షలవరకూ పెంచడంతో పాటు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు విలువైన వైద్యం లభించేందుకు తోడ్పడిందని అన్నారు.రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రజలు ఈసమగ్ర కవరేజిపట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వివిద వైద్యవిధానాల్లో ఉచిత చికిత్సలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిలో కిడ్నీ, కాలేయమార్పిడి వంటివి కూడా ఉన్నాయని, కేన్సర్; గుండసంబంధిత వ్యాధుఏలకు కూడా చికిత్సలు, శస్త్రచికిత్స, డయాలసిస్, డెంటల్ ఇంప్లాంట్స్ వంటి వాటిని కూడా రకల్పిస్తున్నారని అందువల్లనే ఈ చిరంజీవి ఆరోగ్యపథకం ఎంతో మేలుచేస్తోందని అన్నారు.

దేశ ఆరోగ్యరంగంలో చిరంజీవి ఆరోగ్యబీమా దేశవ్యాప్త అమలుకు ఏకైక ఉతనంతమ పథకం అని రాజస్థాన్‌లో తాముమళ్లీ అధికారంలోకి వస్తే ఈ బీమా కవరేజిని 50 లక్షలకు పెంచుతా మని, అదేమొత్తం దేశవ్యాప్తంగా అమలుకు తెస్తా మన్నారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవంలో

# పాక్ కళాకారుల ప్రదర్శనలు



**లక్నో, నవంబరు 30 :** అయోధ్యలో నిర్మిత మవుతున్న నూతన రామాయలం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రామలీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని సినిమా ఆర్టిస్టులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. అలాగే పాకిస్తాన్‌తో సహా 14 దేశాలకుచెందిన కళాకారులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారు.

రాముని కథను సజీవంగా ప్రదర్శించేందుకు వీరంతా ఇప్పటి నుంచే సాధన చేస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి జనవరిలో అత్యంత వైభవంగా రామలీలను ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా రామలీల కార్యక్రమం ప్రతి సంవ త్సరం దసరా రోజు జరుగుతుంది. అయితే ఇప్పుడు 2024 జనవరి 17 నుంచి 22 వరకు సరయూ తీరంలో ఉన్న రామకథా పార్క్‌లో రామలీలను ప్రదర్శించనున్నారు.

రాబోయే జనవరిలో జరిగే రామలీలలో తొలిసారిగా సినీ కళాకారులతో పాటు విదేశా కళాకారులు కూడా కనిపించనున్నారని రామలీల కమిటీ ఛైర్మన్ సుభాష్ మాలిక్ తెలిపారు.

రష్యా, మలేషియా, అమెరికా, లండన్, దుబాయ్, ఇజ్రాయెల్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, చైనా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు చెందిన కళాకారులు అయోధ్యలో జరిగే రామలీలలో కనిపించనున్నారని పేర్కొ న్నారు.

అనేక దేశాల కళాకారులు, సినీ కళాకారులతో సంయుక్తంగా రామలీలను ప్రదర్శించడం ఇదే తొలిసారి. అది కూడా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్వహించడం ఇదే మొదటి సారి అవుతుంది. రామ్‌లీల కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ప్రారంభిస్తారి కమిటీ ప్రధాన కార్యదర్శి శుభమ్ మాలిక్ తెలిపారు. కాగా ఈ ఏడాది దసరా సందర్భంగా జరిగిన రామలీల కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌లలో 32 కోట్ల మంది వీక్షించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు

ప్రభాతవార్త- బాలసముద్రం:

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోచమ్మకుంట పోలింగ్ కేంద్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి తన సతీమణి నాయిని నీలిమా రెడ్డితో కలిసి ఓము హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అది మన అందరి బాధ్యత అని, ఆలస్యంచేయకుండా ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని అన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న పశ్చిమ అభ్యర్థి రావుపద్మ..**

హనుమకొండ హంటర్ రోడ్‌లోని శ్రీవికాస్ జూనియర్ కాలేజిలోని 112వ పోలింగ్ బూత్‌లో బిజెపి పశ్చిమ అభ్యర్థి రావుపద్మ మొట్టమొదటి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో చాలా ప్రాముఖ్యమైనదని దీనిని ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న మద్దికాయల ఓంకార్ చెల్లెలు..**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నర్సంపేట మాజీ శాసన సభ్యులు దివంగత మదికాయల ఓంకార్ చెల్లెలు మొగిళి నిర్మల తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటరు తమ ఓటు హక్కుగా తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.



# భూపాలపల్లిలో 76.1 శాతం పోలింగ్

**భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పోలీస్ బలగాలు, భద్రతా సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ముగిసింది. భూపాలపల్లి నియోజక వర్గంలో 76.1 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. భూపాలపల్లి నియోజక వర్గంలో గల 317 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా భూపాలపల్లి నియోజక వర్గంను గుర్తించిన ఎన్నికల సంఘం ఎన్నికల పోలింగ్ విషయంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ ఇప్పటికే ప్రకటించటం జరిగింది. కాగా సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో నిల్చున్న వారికి అధికారులు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు అవకాశం కల్పించినప్పటికి 76.1 శాతం పోలింగ్ నమోదు కావటం పట్ల ఎన్నికల అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో ఎన్నికల అధికారులు 317 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయగా 273633 మంది ఓటర్లు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 76.1 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. భూపాలపల్లి మండలంలో 78 పోలింగ్ స్టేషన్‌లలో 77077, రేగొండ మండలంలో 38 పోలింగ్ స్టేషన్‌లలో 33217, గణపురం మండలంలో 36 కేంద్రాల్లో 31909, చిట్యాల మండలంలో 38 కేంద్రాల్లో 30329, మొగుళ్లపల్లి మండలంలో 37 కేంద్రాల్లో 29854, టేకుమట్ల మండలంలో 28 కేంద్రాల్లో 21715, గోరికొత్తపల్లి మండలంలో 20 కేంద్రాల్లో 16073, శాయంపేట మండలంలో 42 కేంద్రాల్లో 33459 మంది ఓటర్లు ఉండగా 76.1 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవటం జరిగింది.

**జిల్లా కేంద్రంకు తరలించిన ఈవీఎంలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంకు గురువారం సాయంత్రం భూపాలపల్లి నియోజక వర్గంకు చెందిన 317 పోలింగ్ కేంద్రాలకు సంబందించిన ఈవీఎంలను తరలించారు. పోలీసు, సాయుధ బలగాల సహకారంతో పోలింగ్ సిబ్బంది ఈవీఎం యంత్రాలను ఏర్పాటు చేసిన వాహనాలలో పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ కౌంటర్‌లకు తరలించారు. ఎన్నికల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదుసూదన్ ఆద్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, ఆయా శిభిరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవితో కలసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆశ, అంగన్‌వాడీ, మున్సిపాలిటి ఉద్యోగులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమ సేవలను అందించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకోవటం కోసం ప్రత్యేకంగా వీల్ చైర్‌లను ఏర్పాటు చేశారు. ఓటు వేసుందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో తరలిరావటంతో క్యూ పద్దతి పాటించటంలో కొంత ఇబ్బంది కలిగింది. పోలీసుల సంఖ్య తక్కువగా ఉండటంతో కొంత సమస్య తలెత్తింది. ఈ సారి కొత్తగా ఓటు వేసేందుకు అవకాశం వచ్చిన యువతీ, యువకులు తమ ఓటు హక్కును మొదటిసారి వినియోగించుకోవటం కోసం పోలింగ్ స్టేషన్‌లకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవటం జరిగింది.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు**



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల పోలింగ్ బూత్‌లో గురువారం ఎంఎల్ఎ, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, గణపురం మండలం బుద్దారం గ్రామంలో కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు దంపతులు, మాజీ స్పీకర్, ఎంఎల్‌సి సిరికోండ మదుసూదనాచారి పట్టణంలోని పోలింగ్ బూత్‌లో, వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని పోలింగ్ బూత్‌లో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి, భూపాలపల్లి పట్టణంలోని పోలింగ్ బూత్‌లో వైఎస్సార్‌టీపీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఒకరికి బదులు మరోకరు ఓటింగ్**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జంగేడు జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో బూత్ నెంబర్ 55లో గురువారం జరిగిన పోలింగ్‌లో ఒకరికి బదులు మరోకరు ఓటు వేసినట్లు సదరు ఓటరు పోలింగ్ అధికారుల దృష్టికి తీసుకుపోయాడు. బూత్ నెంబర్ 55లో కందూనూరి శ్రీనివాస్ అనే ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాగా అతని ఓటు వేయబడిందని అధికారులు తెలపటంతో ఆందోళన చెందాడు. పోల్ చిట్టితో పాటు ఓటర్ ఐడీ కార్డు చూపినప్పటికి అతనికి ఓటు వేసేందుకు అధికారులు అంగీకారం తెలిపలేదు. ఈ విషయంలో భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి వచ్చి పోలింగ్ అధికారులతో మాట్లాడినప్పటికి ఫలితం లేకుండా పోయింది. వాస్తవానికి అదే పేరు కలిగిన వ్యక్తికి మరో బూత్‌లో ఓటు ఉందని తెలుస్తున్నది.

## డిసెంబర్ 4న సింగరేణి ఎన్నికలపై సమావేశం

**భూపాలపల్లి, నవంబర్30, ప్రభాతవార్త**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబందించి కార్మిక సంఘాలతో చర్చించటం కోసం డిసెంబర్ 4న హైదరాబాద్ డిప్యూటి సీఎల్సీ సమావేశం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని చీఫ్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో సింగరేణి యాజమాన్యంతో పాటు 13 కార్మిక సంఘాలతో సమావేశంకు హాజరు కావాలని కార్మిక సంఘాలకు ఆహ్వానం పంపారు. డిసెంబర్ 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్న క్రమంలో ఏర్పాట్లు చేసేందుకు ఎన్నికల అధికారి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు.

దీంతో డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించుటకు మార్గం సుగమం అయింది.

## మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత



**నల్లబెల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి సారి మండలంలోని అన్ని గ్రామాల్లోని యువత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువ ఓటర్లు ఓటింగ్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని ఓటు హక్కును వినియోగించుకుందామని వారు తెలియజేశారు. మండల కేంద్రానికి చెందిన అక్కాతమ్ముళ్లు అయినా హారిక, చిరంజీవి తమ ఓటు హక్కును వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. మొత్తానికి మండలంలో ఎన్నడు లేని విధంగా నూతన ఓటర్లతో పాటు యువత తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుందామని తెలిపారు.

## ఆర్టీసి ఉద్యోగుల సేవలు అభినందనీయం

ప్రభాతవార్త- బాలసుమద్రం:



ఆర్టీస ఉద్యోగుల సేవలు అభినందనీయమని వరంగల్ డిపో మేనేజర్ గుండా సురేష్ అన్నారు. గురువారం వరంగల్ టు డిపోలో పదవీ విరమణ చేయున్న ఏడీసీలు, వీఆర్‌రెడ్డి, ఎమ్మెస్‌ఎస్‌రావు, కండక్టర్ పీకేరావు, పదవి విరమణ చేశారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ డిపో మేనేజర్ గుండా సురేష్, ఆఫీస్ సూపర్డెంట్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోస్న, కార్మికులు, ఆఫీసు సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమ చేయుచున్న వారికి డిపో మేనేజర్ శాలువాలతో సత్కరించి మెమొంటోలను బహుకరించారు.

## నర్సంపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**-83 శాతం పోలింగ్ నమోదు**

**నర్సంపేట, నవంబర్ 30, ప్రభాతవార్త**



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. డివిజన్‌లోని పలు గ్రామాలతో పాటు నర్సంపేట పట్టణంలో కూడా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దుగ్గొండి మండలం నారాయణతండా గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ఉదయం 7గంటలకు జరిగిన పోలింగ్ మందకోడిగా కొనసాగింది. సాయంత్రం ఐదు గంటల వరకు అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం డివిజన్ వ్యాప్తంగా 83 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. ప్రధానంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ నెలకొనడంతో ఆ పార్టీల నాయకులు పోటీపడి ఓట్లు వేయించుకున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తన స్వగ్రామమైన చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకోగా బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లిలో ఓటు వేశారు. అదేవిధంగా బహుజన సమాజ్‌పార్టీ బిఎస్‌పి అభ్యర్థి గుండాల మధన్‌కుమార్ నల్లబెల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకపోతే బిజెపి అభ్యర్థి కంబంపాటి పుల్లారావు, ఎంసిపిఐయు అభ్యర్థి పెద్దారపు రమేష్‌లు నర్సంపేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. యువకులు, వృద్దులు ఓటు హక్కును సజావుగా వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ఖానాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త**



మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలలో పోలిసుల నడుమ భారీ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎలక్షన్ అధికారులు ఎన్నికలను నిర్వహించారు. ముఖ్యంగా మండలంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ నెలకొంది. మండలంలో బుదరావుపేట, అశోక్‌నగర్, ఖానాపురం మండల కేంద్రాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవడానికి ప్రజలు ఉదయం 7గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు నత్తనడకన నడవడంతో బూత్‌ల వద్ద ఓటర్లు భారులు తీరారు. చిన్న చిన్న సంఘటనలు తప్పా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

# ప్రశాంతంగా శాసనసభ సభ్యుల ఎన్నికలు

**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**
**-సాయంత్రం వరకు సాగిన ఓటు వినియోగం**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయాన్నే 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కేంద్రాలు ఉత్సహంగా ఓటు హక్కు వినియోగించు కునేందుకు బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సమయానికి ముందే వచ్చి ఓటు వేసేందుకు క్యూలై న్‌లో వేచిఉన్నారు. మండ లంలో 28 గ్రామా లుండగా, ఎన్ని కలు సక్ర మంగా నిర్వ హిం చేందుకు అధికారులు సకల సౌకార్యలు కల్పిం చారు. మండలం లో మొత్తం ఓట్లు 3450 ఉండగా, అందులో మ హిళ ఓట్లు 17,447, పురు షులు 16803 ఓట్లు ఉన్నాయి. కాగా మహిళలు 85 శాతం పైనా ఓటు హక్కు ను వినియో గించుకోగా, పురుషులు మా త్రం 75 శాతం ఓటును వినియోగించుకున్నారు. మండ లంలో మొత్తం 80 శాతం పైనా పోలింగ్ జరిగింది. సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలు 5 గుర్తించిన అధికారులు, ఆ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద





వృద్దులకు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు ప్ర త్యేక ఏర్పాట్లు చేశారు. అందు లో భాగంగా మల్కపేటలో కళ్లు కనిపించని వృద్ధురాలును ప్రత్యేక చైర్ పై తీసుకవెళ్లి, ఓటు వేసేందుకు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సహకరించారు. అదేవిధంగా బావుసాయిపేటలో దివ్యాం గురాలు ఓటు వేసేం దుకు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తీసుకవెళ్లారు. నిమ్మ పల్లి గ్రామంలో 101 ఏళ్ల విక్కుర్తి నర్సయ్య తన ఓటు హక్కును వినియోగిం చుకు న్నారు. పోలింగ్ కేం ద్రాల వద్ద పోలీస్ బలగాలు బందోబస్తు నిర్వహించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ ఘట నలు చోటు చేసుకోకుండా ఎస్సై డి.అంజనేయులు చర్యలు తీసుకు న్నారు.ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఓటును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

**-స్వగ్రామంలో ఓటు వేసిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు**
**-కొలనూర్‌లో ఓటు వినియోగించుకున్న డీపీఆర్వో**

కోనరావుపేట,ప్రభాతవార్త





వేములవాడ శాసన సభకు జరిగిన ఎన్నికల పోటీల్లో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కును స్వగ్రామాల్లో వినియోగిం చుకున్నారు.గురువారం కోనరావుపేట మండ లం మల్కపేట, నాగారం గ్రామాల్లో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న వారు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరిసిం హారావు తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగిం చుకన్నారు. లక్ష్మీ నరసింహారావు తండ్రి మాజీ మంత్రి చల్మెడ ఆనందరావు సైతం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్





దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. వికాస్ తండ్రి మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు సైతం ఓటును వేశారు. కాగా పోటీలో నిలిచిన అభ్యర్థులు గెలుపు పై ఎవరి ధీమా వారు ఉన్నారు. అలాగే జిల్లా పౌర సమాచార శాఖ అధికారి మామిండ్ల దశరథం తన స్వగ్రామమైనా కొలనూర్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# అధికారుల తప్పిదం.. ఓటరుకు తిప్పలు..

**-కొలనూరు యువకుడు ధర్మారంలో ఓటు హక్కు**

కోనరావుపేట,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారుల తప్పిదం, ఓటరుకు శాపంగా మారింది. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మెరుగు మనోహర్ తన ఓటును స్వగ్రామంలో కాకుండా ధర్మారంలో ఓటు వేసే పరిస్థితి నెలకొంది. ఓటరు జాబితాలో కొలనూర్‌లో ఉండాల్సిన ఓటు, అధికారుల నిర్లక్ష్యంకు ధర్మారం గ్రామంలోని 255 పోలింగ్ స్టేషన్ ఓటు హక్కును కల్పించారు. దీంతో ఉదయాన్నే తన ఓటును వినియోగిం చుకునేందుకు వెళ్లిన మనోహర్‌కు జాబితాలో పేరు లేకపోవడంతో అవక్కాయ్యాడు. పోలింగ్ అధికారులను సంప్రదించడంతో తన ఓటు ధర్మారంలో ఉందని తెల్చి చెప్పడంతో గత్యంతరం లేక ధర్మారం గ్రామం వెళ్లి



ఓటును మనోహర్ వేశాడు. కాగా అధికారుల తప్పిదానికి, మనోహరకు తిప్పలు తప్పలేదు.

రాజన్న సిరిసిల్ల వార్త



# ఎన్నికల డబ్బులు ఇవ్వలేదని బిజెపి నాయకుడి ఇంటి ముందు మహిళా సంఘాల ధర్నా

చందుర్తి, ప్రభాతవార్త.



ఎన్నికల డబ్బులు ఇవ్వలేదని ఓ బిజెపి నాయకుడు ఇంటి ముందు మహిళా సంఘాలు ఆందోళనలు నిర్వహించిన సంఘటన చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఓ జాతీయ పార్టీకి చెందిన డబ్బులు రెండు రోజుల క్రితం గ్రామంలో పంపిణీ చేయగా, తమకు డబ్బులు రాలేదని గ్రామానికి చెందిన కొన్ని మహిళా సంఘాల సభ్యులు ఇదే గ్రామానికి చెందిన ఓ బిజెపి నాయకుడి ఇంటి ముందు బైఠాయించి తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ నియోజక వర్గ బిజెపి పార్టీ అభ్యర్థి గ్రామంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు డబ్బులు పంపిణీ చేయగా, గ్రామానికి చెందిన సదరు నాయకుడు గ్రామంలోని కొన్ని సంఘాలకు డబ్బులు అందజేసి, మరికొన్ని సంఘాలకు మొండి చేయి చూపించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంఘాలకు రావాల్సిన డబ్బులు అందజేస్తేనే ఓటు వేస్తామని, లేకుంటే లేదంటూ దాదాపు 8 మహిళా సంఘాలకు చెందిన 60 మంది మహిళలు సదరు నాయకుడు ఇంటి ముందు బీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని మహిళలను అక్కడి నుంచి పంపించేశారు. ఏది ఏమైనా మహిళా సంఘాల డబ్బులు పంపిణీ చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో వివాదానికి తెర లేపింది.

# ప్రశాంతంగా పోలింగ్

**- చందుర్తి మండలంలో 78శాతం పోలింగ్**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో సాధారణ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న ఘర్షణ మినహా అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి ఉత్సాహంగా ఓటు వేశారు. చందుర్తి మండలంలో 78శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీనర్సింహ రావు, బిజెపి అభ్యర్థి వికాస్ రావు, బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్ సందర్శించి పోలింగ వివరాలను ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చందుర్తి ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చందుర్తిలో జడ్పిటిసి నాగం కుమార్, ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

















GENERAL ELECTIONS
TSLA-2023
022-DHARMAPURI(SC) ASSEMBLY CONSTITUENCY

CONTROL ROOM






















GENERAL ELECTIONS
TSLA-2023
022-DHARMAPURI(SC) ASSEMBLY CONSTITUENCY
GPS TRACKING OF VEHICLES ON ELECTION DUTY





















# హుజురాబాద్‌లో.. మందకోడిగా ముందుకు సాగిన పోలింగ్ సరళి

**- వీణవంక, కమలాపూర్ మండలాలలో గంట పాటు ఈవిఎంల మొరయింపు.. ఆగిన పోలింగ్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని 5మండలాలు, 109 గ్రామాల పరిధిలో గురువారం జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల నిర్వాహణకు పోలింగ్ శాఖ ఉన్నతాధికారులు భారీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సవ్యంగా జరిపించారు. 385 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. అప్పటి నుండి మొదలుకుని, పోలింగ్ సరళి తీరు మొదటి నుండి మందకోడిగా ముందుకు సాగింది. ఉదయం 7.00 నుండి 9.00 వరకు హుజురాబాద్ నియోజకవర్గంలో 5.63శాతం నమోదైంది. అదే 2018లో ఇదే సమయానికి 10.15 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పుడు వీణవంక మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం 104లో కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి, 259లో ఈవిఎంలు గంటకు పైగా మొరయించడంతో ఈ రెండు కేంద్రాలలో పోలింగ్ గంట పాటు ఆగిపోయింది. ఆ తదుపరి నియోజకవర్గంలో నెమ్మదిగా పోలింగ్ పుంజుకోవడం మొదలైంది. 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు 18.3 శాతం నమోదైంది. అనంతరం గ్రామాలలో, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ, మండల కేంద్రాలలో పోలింగ్ నెమ్మది నెమ్మదిగా పుంజుకుంది. 11.00 గంటల నుండి 1.00 గంటల వరకు నియోజకవర్గంలో పోలింగ్ పుంజుకుని 41.40 శాతానికి పుంజుకుంది. మధ్యాహ్నం 1.00 గంట నుండి 3గంటల వరకు 55.16 శాతానికి పోలింగ్ శాతం పుంజుకోవడంతో ఊపిరి పిల్చుకున్నారు. 3.00 గంటల నుండి ముమ్మురంగా పుంజుకుని 5గంటల వరకు 76.28 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిరట్నింగ్ అధికారులు తెలిపారు. 2021 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలలో 90శాతం జరిగిన పోలింగ్ శాతం ఈ సాధారణ ఎన్నికలలో నాయకులు, పోలింగ్ మేనేజ్‌మెంట్‌లో ప్రజలను చైతన్య వర్చలేకపోవడం వల్లనే పోలింగ్ శాతం ఆశించిన మేర జరగలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలలో స్వల్ప చిదురుమొదురు సంఘటనలు తప్ప గుంపు గుంపులుగా ఉన్న చోట్ల పోలీసులు చెదరగొట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు.. మొత్తం మీద 85 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సైతం ప్రశాంతంగా పోలింగ్ జరగడంతో ప్రజలు, పోలీస్ వర్గాలు, నాయకులు ఊపిరిపీల్చుకున్నారు. పోలింగ్ కేంద్రానికి సాయంత్రం 5గంటల తర్వాత వచ్చిన ఓటర్లకు అధికారులు ఓటు వేయడానికి అవకాశం కల్పించడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఓటు హక్కు వినియోగించుకున్న నాస్కాబ్ ఛైర్మన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆదివారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాస్కాబ్ ఛైర్మన్ తనయుడు సాకేత్‌రావు, గ్రామ సర్పంచ్ సుతారి బాల్‌రాజుతో కలిసి పోలింగ్ బూత్ యందు ఓటింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ బూత్‌లో జరుగుతున్న పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గజసింగవరం స్వగ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

ఓదెల, ప్రభాత వార్త:

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని అసెంబ్లీ ఎన్నికల బూత్ లలో, గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ..... ఓదెల మండల పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసుల సూచనలు, సలహాలు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజల సహకారంతో ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రజలు అందరూ వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని పోలీస్ సిబ్బంది వారికి భద్రతా కల్పిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



## గంభీరావుపేట మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**మండల వ్యాప్తంగా 79 శాతం పోలింగ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:





గంభీరావుపేట మండలంలో ఆదివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పలు గ్రామాలలో ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరి క్యూలైన్‌లో నిల్చుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగులు సైతం పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కులో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 35984 ఓటర్లకు గాను దాదాపు 79 శాతం పోలింగ్ జరిగింది. పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలలో పాటు పలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎల్లారెడ్డిపేట సీఐ కె శశిధర్‌రెడ్డి, స్థానిక ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# హుజూరాబాద్ వార్త



## సింగాపూర్ నుంచి వచ్చి ఓటు వేసిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:



భారత ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడానికి తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయ డానికి ఏకంగా సింగాపూర్ నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. గురు వారం మల్యాల మండలంలోని బలవంతపూర్ గ్రామానికి చెందిన కాసర్ల గంగాధర్ బతుకు దెరువు నిమిత్తం ఎనిమిదేళ్ళ క్రితం సింగాపూర్ కు వెళ్ళగా ఈసారి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్ణయిం చుకుని స్వగ్రామం కు చేరుకుని తన ఓటు హక్కును వినియోగిం చుకున్నాడు. ఐదేళ్ళ కాలంలో ప్రజలకు సేవ చేసే నాయకుణ్ణి ఎన్నుకోవాలన్నారు.

## మల్యాల మండలంలో ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో 53 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాం తంగా ఎన్నికలు జరిగాయి. మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్ లోని పోలింగ్ బూత్ లో సాయంత్రం సమయం 5 గంటల వరకు ఓటర్లు క్యూ లైన్ లో ఉండగా వారి ఓటు హక్కు కల్పిం చేందుకు సుమారు గంట సేపు అదనంగా సమయం కల్పించారు. మేడంపల్లి, ము త్యంపేట, నూకపల్లి మండల పరిషత్ లోని కేంద్రాలలో కూడా పోలింగ్ సమయం దాటినా కూడా ఓటర్లు బార్లు తీరగా వారందరికి స్లిప్పులు అందజేసి ఓటింగ్ కల్పించారు. ఇదిలా ఉండగా పలుచోట్ల బూత్ లెవెల్ అధికారులు ఓటరు స్లిప్పులను పూర్తి స్థాయిలో పంపిణీ చేయకపోవడం వల్ల తమ ఓటు ఏ కేంద్రంలో ఉందో తెలియక ఓటర్లు అవస్థలు పడ్డారు. అంతేకాకుండా నిరక్ష రాస్యులు, వృద్ధులకు ఈవీఎంలపై అవగాహన లేక బటన్ నొక్కేందుకు సమయం తీసుకోవడం వల్ల కేంద్రాలలో పోలింగ్ ఆలస్యం కావడం జరిగింది. తాటిపల్లిలోని ఓ కేంద్రంలో సరైన కరెంటు, వెలుతురు లేకపోవడం వల్ల అక్కడికి పరిశీలనకు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి రవి శంకర్ వెలుతురు కల్పించాలని కోరారు. కాగా కొత్తగా ఓటు హక్కు పొందిన యువతి, యువకులు పోలింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చొప్పదండి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవి శంకర్, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం, బిజెపి అభ్యర్థి బొడిగ శోభలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళని పరిశీలించారు.

## ఓటు హక్కు వియోగించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఆదివారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని అక్కడున్న కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# యైటింక్లయిన్‌కాలనీలో 48.41శాతం పోలింగ్

**- చెదురు మదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం జరిగిన పోలింగ్ యైటింక్లయిన్‌కాలనీ ఏరియాలో చెదురు ముదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. యైటింక్లయిన్‌కాలనీ పరిధిలో దరిదాపుగా 21వేల పైచిలుకు ఓటర్లు ఉండగా, 9 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 21,325 ఓట్లకు గాను 10,324 ఓట్లు పోలయ్యాయి. సంతోష్ నగర్‌లోని 218 బూత్‌లో ఈవిఎం మెషిన్ గంటన్నరకు పైగా మొరాయించడంతో స్థానికంగా కొంత ఇబ్బంది తలెత్తినా అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించడంతో ఓటింగ్ ప్రక్రియ తిరిగి ప్రారంభం అయ్యింది. యువతకు ఓటు హక్కు వినియోగంపై వచ్చి మార్పే ఈసారి ఎన్నికల్లో గతం కన్నా భిన్నంగా యువత ఎన్నికల్లో పాల్గొన్నారని చెప్పవచ్చు. గతంలో ఎన్నడూ లేని విధంగా 18-19 ఏళ్ల యువ ఓటర్లు అధికంగా ఓటింగ్‌లో పాల్గొనడంతో యువత ఎటు వైపు మొగ్గారనేది అభ్యర్థుల విజయావకాశాలకు కీలకం కానుంది. పోలింగ్ భద్రతా ఏర్పాట్ల కోసం రాష్ట్ర పోలీస్ సిబ్బందితోపాటు సరిహద్దు రాష్ట్రాలకు చెందిన పోలీసు బలగాలు, వివిధ కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను అధికారులు రంగంలోకి దింపి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపటి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ సాగే విధంగా చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద జిడికె టూటౌన్ సిఐ సూరం వేణు గోపాల్ ఆధ్వర్యంలో 144 సెక్షన్‌ను కొనసాగించారు. ఎన్నికల కోసం భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు దివ్యాంగుల కోసం మాత్రం ర్యాంపులు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్కడే భద్రత విధులు నిర్వహి స్తున్న పోలీసుల సహాయంతో వారు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# రామగుండంలో హస్తం జోరు...

- **తగ్గిన పోలింగ్... 66.83శాతం నమోదు**
- **ఉదయం నుంచే నిరాశతో కనిపించిన బిఆర్ఎస్ క్యాడర్**
- **మొదటి నుంచి జోష్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**
- **మూడు దశాబ్దాల తరువాత ఎగురనున్న కాంగ్రెస్ పతాకం**

గోదావరిఖని, ప్రభాతవార్త.













కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జోష్ కనిపిస్తుంది. రామగుండంలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలించిన ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని భావిస్తున్నారు. రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గత రెండు రోజులుగా కార్యకర్తలతో సమన్వయంతో ఉండటం లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ సారి ఓట్ల సంఖ్య పోలింగ్ ఓట్ల సంఖ్య పెరిగితే బిఆర్ఎస్ పార్టీకి లాభం జరిగేదని కొందరు అభిప్రాయ పడుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే గురువారం నాడు ఉదయం నుంచి నిరాస్కతగా కనిపించిందని పలువురు బహిరంగంగా అంటున్నారు. దీంతో కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ మరింత పెరిగింది. గతంలో జరిగిన ఎన్నికల పోలింగ్ పర్సెంటేజీ కూడా తగ్గుతూ వచ్చింది. దీంతో ఓటింగ్ శైలి కూడా మారిందని కొందరు అబి.ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నిక లలో రామగుండంలో ఓటర్ల సంఖ్య 189092 ఓట్లు కాగా, 136186 ఓట్లు ఫోలయ్యాయి. అంటే 71.75శాతం పోలింగ్ జరిగింది. ఈ సారి సుమారుగా 2లక్షల 20వేల ఓట్లు ఉండగా, సుమారు 1లక్ష 60వేల వరకు ఓట్లు పోలింగ్ జరిగింది. అంటే ఇంకా కొంత ఓట్ల సంఖ్య పెరిగితే బిఆర్ఎస్ పార్టీకి లాభం జరిగేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా రామగుండంలో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వారి వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి, బిఎస్‌పి అభ్యర్థి అంబటి నరేష్, తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థి గొర్రె రమేష్, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతోపాటు అందరూ స్వతంత్ర అభ్యర్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, ప్రసాద్ రావుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కాగా పట్టణంలో 144 సెక్షన్ కొనసాగుతుంది.

## దివ్యాంగులు వృద్దులకు మెరుగైన సౌకర్యాలు

చెన్నారావుపేట, నవంబర్ 30, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులు, వృద్దులకు మెరుగైన ఉచిత సేవలు అందించామని ఏపీఎం ఈశ్వర్ అన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను వీల్ చైర్లు అందుబాటులోకి వచ్చాయి. ఇందుకు స్థానిక వీవోఏలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అంగన్‌వాడీ టీచర్లు తమ సేవలను అందించారు. ఈ మేరకు ఏపీఎం వారి యొక్క పనితీరును పరిశీలించేందుకు పలు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 25వీల్ చైర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో సామర్థ్యవంతంగా పనిచేయించడం జరిగిందన్నారు. ఇందుకు వీవోఏలు ఇతర సిబ్బంది తగిన సేవలు అందించారన్నారు. అలాగే మరికొంత మంది వృద్దులను ఆటోలలో తరళించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో తహసీల్దార్ ఫణికుమార్, ఎస్ఐ మహేందర్‌లు పరిశీలించారు.

# పెద్దపల్లి వార్త



## ముత్తారంలో పోలింగ్ ప్రశాంతం

**- 82.93శాతం పోలింగ్ నమోదు**

**- ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు పటిష్ట బందోబస్తు**

**- సీతంపేట, ఖమ్మంపల్లిలో మొరాయించిన ఈవిఎంలు**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముత్తారం మండలంలో పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం ముందు రోజే అన్ని ఏర్పాట్లను ఆయా పోలింగ్ కేంద్రాల్లో చేపట్టారు. ముత్తారం మండలంలో మొత్తం 25 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 22,390 మంది ఓటర్లు ఉండగా, 18,567 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 82.93శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు. ఇందులో 9,262 పురుషులు, 9,305 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 3,823 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. సీతంపేట, మచ్చుపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఈవిఎంలు మొరాయించాయి. దీంతో అధికారులు వాటిని సరి చేసి, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు గాను మచ్చుపేట గ్రామంలో అత్యధికంగా 88.48 శాతం ఓటింగ్ నమోదు కాగా, తక్కువగా కేశనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 73.94 ఓటింగ్ నమోదు అయ్యింది. ఓటింగ్ సెంటర్ల వద్ద సౌకర్యాల లేమీతో వికలాంగులు, వృద్ధులు అవస్థలు పడ్డారు. మొదటి సారి ఓటు హక్కు పొందిన యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును చేపట్టి ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ చేపట్టారు.

## ఆకట్టుకున్న పోలింగ్ కేంద్రం

**- స్వాగత తోరణాలు, టెంట్లు ఏర్పాటు**

**- పరకాల మోడల్ పోలింగ్ కేంద్రం**

పరకాల- ప్రభాతవార్త:

ఆ పోలింగ్ బూత్‌లో పండుగ వాతావరణంలో ఓటింగ్ జరిగింది. పరకాల పట్టణంలోని 36వ బూత్‌లో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను పచ్చటి కాకతీయ తోరణం, బెలూన్‌లతో కూడిన తోరణాలు స్వాగతం పలికాయి. పట్టణ పరిధిలోని మాదారం కాలనీలో ఎన్నడూ లేని విధంగా అందంగా మోడల్ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. స్వాగత ద్వారానికి ఇరువైపుల తోరణాలతో పాటు ఓటర్లకు అవగాహన కలిగేందుకు ఓటు హక్కు వినియోగంపై బ్యానర్లను ఏర్పాటు చేశారు. స్వాగత తోరణం దాటగానే ఓటర్లకు అధికారులు గులాభీ పూలు అందించి స్వాగతం పలికారు. వాటిని దాటగానే లోపల అంతా పచ్చటి ఎర్రని (గ్రీన్, రెడ్ మ్యట్)ను ఏర్పాటు చేశారు. రంగు రంగుల టెంట్లను ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిలబడాల్సి న అవసరం లేకుండా కుర్చీలను ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా వీట్‌చైర్‌లను ఏర్పాటు చేశారు. వారిని తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన ర్యాంపులకు పూలతో అలంకరించారు. అదేవిధంగా వివిధ రకాల పూలతో పోలింగ్ బూత్‌లకు అలంకరణ చేశారు. ఓటర్లకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. మొత్తంగా వినూత్న రీతిలో ఓటర్లు ఓ శుభకార్యానికి వచ్చినట్లు ఉందని ఓటర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చొప్పదండిలో 77.67 శాతం పోలింగ్

చొప్పదండి ప్రభాతవార్త:



శాసనసభ ఎన్నికలలో చొప్పదండి నియోజకవర్గంలో 77.67 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నియోజకవర్గంలోని చొప్పదండి రామడుగు గంగాధర బోయినపల్లి కొడిమేల మల్యాల మండలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలీసులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలను చేపట్టారు. చొప్పదండి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కరీంనగర్ కమీషనర్ సందర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం గంగాధర మండలంలోని మధుర నగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్ గంగాధర మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగిం చుకున్నారు. నియోజకవర్గంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం కొంత మందకోడిగా సాగిన కొన్ని కేంద్రాలలో ఓటర్లు బారులు తీరారు. చొప్పదండిలో సాయంత్రం ప్రధాని అభ్యర్థులు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. చొప్పదండిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటి ఉండే అవకాశం ఉంది.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

**మండలంలో 79.2 శాతం పోలింగ్**

పెగడపల్లి - ప్రభాతవార్త :





మండలంలో గురువారం ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఎడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు క్యూలో ఉన్న వారు ఓటు హక్కును వినియోగిం చుకొన్నారు. పెగడపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 35056 ఉండగా పోలింగ్‌లో 27702 ఓటర్లు ఓటు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో 12901 పురుషులు, 14801 మహిళలు ఉన్నారు. ఓటు వేసేందుకు ఆయా గ్రామాలలో ఓటర్లు భారులు తీరారు. నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతి యువకులు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

# వేములవాడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**- సాయంత్రం 5గంటల వరకు 70.17 శాతంగా పోలింగ్ నమోదు**

వేములవాడ, ప్రభాతవార్త.







వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గంలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ సజావుగా సాగింది. దీంతో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి సారి ఓటు హక్కు వచ్చిన యువతీ, యువకులు కూడా తమ ఓటు హక్కును వినియో గించుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఫలితంగా సాయంత్రం 5గంటలకు ఓటింగ్ ముగిసే సరికి 70.17శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసేందుకు మాత్రం అధికారులు అనుమతి ఇచ్చారు. ఎన్నికల పోలింగ్ అనంతరం ఈవిఎంలను భద్రత మధ్య జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ గురుకుల పాఠశాల రిసెప్షన్ కౌంటర్‌కు తరలించి, స్ట్రాంగ్ రూంలో భద్రత పరిచారు. పోలింగ్ జరుగుతున్న సరళిని ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి, అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ఎప్పటికప్పుడు పరిశీలించారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు...**

వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో వివిధ పార్టీల నుంచి పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు స్వగ్రామమైన కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో తన తండ్రి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావుతో కలిసి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ తన స్వగ్రామం రుద్రండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# చొప్పదండి వార్త



## గంగాధర మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలపోలింగ్

**- ఓటుహక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్,కాంగ్రేస్,బిజేపి అభ్యర్థులు**

గంగాధర,ప్రభాతవార్త



గంగాధర మండలంలోని గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన పోలీంగ్ సాయంత్రం 5 గంటలకు పోలీంగ్ ముగిసింది. గ్రామాలలో మహిళలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్దులను పోలీంగ్ కేంద్రాలకు వివిధ వాహనాల ద్వారా సమీపానికి తరలించి వీల్‌చైర్ ద్వారా పోలీంగ్ కేంద్రాలకు సహాయకుని సహాయంతో కేంద్రంలో ఓటు వేసే విదంగా అధకారులు చర్యలు తీసుకున్నారు. మండలంలోని మధురానగర్ గ్రామంలో కాంగ్రేస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం,బిజేపి అభ్యర్థి బొడిగె శోభ ఓటు హక్కును వినియోగించుకోగా బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ తన స్వగ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగిరెడ్డిపూర్ గ్రామంలోని రెండు పోలీంగ్ కేంద్రాలలో స్త్రీలు,పురుషులు సమాన సంఖ్యలో ఓట్లు వేయడం ఆందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

**- సర్వేలు ఎంత చెప్పిన బ్యాలెట్ విప్పినంకే లెక్క అంటున్నారు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో గురువారం జరిగిన ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లు రిజర్వ్ స్టేషన్‌కు తరలించారు. దీంతో అభ్యర్థుల భవితవ్యాలు బ్యాలెట్ బాక్స్‌లోనే ఉన్నాయి. రామగుండంలో ప్రధానంగా పోటీ పడుతున్న రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ చివరి వరకు టైట్ ఇచ్చి విజయం అంచుల్లోకి ఎక్కిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఇద్దరి భవితవ్యాలతోపాటు బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనా రాయణ సైతం ఓట్లపై ఆసక్తిగా ఉన్నారు. బ్యాలెట్ బాక్స్‌లో ఉన్న లెక్కను ఏ అభ్యర్థి అంచనా వేయలేక పోతున్నారు. కందుల సం ధ్యారాణి సైతం తనకు బిజెపిలో గుర్తింపు తెచ్చే స్థాయిలో ఓటు పడే అవకకాశం ఉందని ఆశిస్తున్నారు. అలాగే ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి, రెండవ సారి బిఆర్ఎస్ పార్టీ జెండాతో గెలిచి, మూడవసారి స్వతంత్ర అభ్యర్థి చేతిలో ఓడిపోయిన సోమారపు సత్యనారాయణ సైతం తన ఓటు బ్యాంక్ ఎంత వచ్చిందనే ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఈ సారి వచ్చే ఓటు బ్యాంక్‌పైనే ఆయన రాజకీయ భవిష్యత్ ఆధార పడి ఉంటుందని కూడా వారి కుటుంబ సభ్యులు ఆసక్తిగా చూస్తున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 119 నియోజక వర్గాల్లో సర్వే నిర్వహించిన పలు సంస్థలు కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టినట్లు ఎగ్జిట్ పోల్‌లో చెప్పినప్పటికీ, ప్రముఖ అధికార పార్టీ నాయకులు ఎగ్జిట్ సర్వే ఫలితాలను కొట్టిపారేస్తున్నారు. సర్వే ఫలితాలు కొన్ని సంస్థల్లో పొంతన లేకుండా రావడంతో బ్యాలెట్ బాక్స్ విప్పిన తరువాతే వాస్తవ ఫలితాలు బయట పడుతాయని కూడా పలువురు భావిస్తున్నారు. అలాగే రామగుండంలో కూడా అధికార పార్టీకి కూడా సైలెంట్‌గా ఓటింగ్ జరిగిందని భావిస్తున్నారు. ఏది ఏమైనా 3వ తారీఖు వరకు తుది ఫలితాల కోసం ఎదురు చూడాల్సిందే.

# కట్టంగూర్ మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**మండలంలో 88.52శాతంగా నమోదు**

*కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండలంలో మొత్తం ఓటర్లు సంఖ్య: 36,642 ఓటర్లు ఉన్నారు.అందులో పురుషులు 18361 ఓటర్లకుగాను 16337 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళా ఓటర్లు 18,281కి గాను 16102 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలవ్యాప్తంగా మొత్తము 36,642 ఓట్లకుగాను 32,439 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కట్టంగూరు మండల వ్యాప్తంగా పోలింగ్ 88.52% శాతం నమోదు అయినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు. పిట్టంపల్లిలోని రెండు బూతులలో 1463ఓట్లకు గాను 1391ఓట్లు పోలవ్వగా, ఇస్మాయిల్‌పల్లిలోని బూత్‌లో 973 ఓట్లుకు గాను 893ఓట్లు, పామన్‌గుండ్లలోని 939ఓట్లకు గాను 884ఓట్లు, ఎరసానిగూడెంలోని బూత్‌లో 1036 ఓట్లకు గాను 903మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా పరడలోని రెండు బూతులలో 1965ఓట్లకు గాను 1747ఓట్లు పోలింగ్ కాగా, ఈదులూరు లోని మూడు బూతులలో కలిపి 2960ఓట్లకు గాను 2421 ఓట్లు పోలవ్వగా, నారగూడెంలోని బూతులో 1111ఓట్లకు గాను 993 ఓట్లు, పందెనపల్లిలోని ఒకే ఒక్క బూతులో 837ఓట్లకు 733 ఓట్లు,కురుమర్తిలోని రెండు బూతులలో 1938ఓట్లుకు గాను 1774ఓట్లు పోలయ్యాయి. మునుకుంట్లలోని రెండు బూతులలో 2054ఓట్లకు గాను 1765 ఓట్లు పోలవ్వగా, కలిమెరలోని రెండు బూతులలో 1412ఓట్లకు గాను 1284ఓట్లు, దుగినవెల్లిలోని రెండు బూతులలో 1709ఓట్లకుగాను 1417 ఓట్లు పోలైనాయి. ముత్యాలమ్మగూడెంలోని రెండు బూతులలో కలిపి 1807ఓట్లకు గాను 1584ఓట్లు పోలైనాయి. అదేవిధంగా మండలకేంద్రంలోని 6బూతులలో కలిపి మొత్తం ఓట్లు 5603ఓట్లకు గాను 4935ఓట్లు పోలయ్యాయి. బొల్లేపల్లిలోని రెండు బూతులలో 2048 ఓట్లకుగాను 1835ఓట్లు పోలవ్వగా, మల్లారం లోని ఒకే ఒక్క బూతులో 520ఓట్లకు 464ఓట్లు పోలుకాగా, రామచంద్రాపురంలోని బూతులో 691ఓట్లకుగాను 640 ఓట్లు పోలైనాయి. మేజర్ గ్రామపంచాయతీ అయిన అయిటిపాములలోని నాలుగు బూతులలో కలిపి 3691ఓట్లకుగాను 3242ఓట్లు పోలుకాగా, రసూల్‌గూడెంలోని బూతులో 951ఓట్లకు గాను 829ఓట్లు పోలుకాగా, చెర్వుఅన్నారంలోని రెండు బూతులలో 1980ఓట్లకు గాను 1818ఓట్లు పోలుకాగా, గార్లబాయిగూడెంలోని బూతులో 954ఓట్లకు గాను 887ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని దుగినెవెల్లిలో తొలుత ఈవిఎం కొద్దిగా సేపు మొరాయించడంతో దాదాపు ఒకగంట సేపు పోలింగ్ ఆలస్యమైంది. మండలవ్యాప్తంగా భారీగా పోలింగ్ నమోదు కావడంతో ఏపార్టీకి నష్టం జరుగనుందో అన్న చర్చ జరుగుతోంది. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌లు వేర్వేరుగా పరిశీలించారు. మండలంలోని పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రకమైన కట్టంగూర్‌లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య తన ఓటు హక్కును వినియోగించుకోగా, జడ్పీటిసి తరాల బలరామ్ ముత్యాలమ్మగూడెంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్‌లు తమ ఓటుహక్కును కట్టంగూర్‌లో వినియోగించుకున్నారు. అదేవిధంగా నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరిసింహ తన ఓటుహక్కును కట్టంగూర్‌లో వినియోగించుకోగా, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు తన ఓటుహక్కును మండలంలోని రసూల్‌గూడెంలో వినియోగించు కున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్,కాంగ్రెస్‌పార్టీ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పెద్ది సుక్కయ్యగౌడ్‌లు తమ గ్రామాలైన దుగినవెల్లి, అయిటిపాములలో వినియోగించు కున్నారు. మండలవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మండలవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో గట్టిబందోబస్తును ఏర్పాటు చేసి ఎన్నికలను పర్యవేక్షించారు.





## డిండి మండలంలో ప్రశాంతంగా పోలింగ్

*డిండి,నవంబర్ 30, ప్రభాతవార్త*






డిండి మండలవ్యాప్తంగా గురువారం జరిగిన దేవరకొండ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ముగిసేసరికి మండల వ్యాప్తంగా 78.60శాతం నమోదు అయినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే 5 గంటలలోపు క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించడంతో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరారు. మండలవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుగడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5 గంటలకి ముగిసింది, క్యూ లైన్లోలలో ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామని అధికారులు ముందస్తుగానే తెలిపారు, గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపారు. మండలకేంద్రమైన డిండిలో అన్ని బూతులలో కలిపి 3999ఓట్లకుగాను 3198మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. డిండిలో 79.91శాతం ఓటింగ్ నమోదు అయినట్లు డిండి పంచాయతీ కార్యదర్శి సతీష్‌చంద్ర తెలిపారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా జరిగిన ఓటింగ్‌ను డిండి ఎస్ఐ దేరంగుల సైదులు, ఎంపిడిఓ గిరిబాబు, తహశీల్దార్ తిరుపతయ్య, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐలు శ్యాంనాయక్, గోపరాజులు, పంచాయతీ కార్యదర్శి సతీష్‌చంద్రలతోపాటు పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

*నాగార్జునసాగర్, నవంబర్ 30, ప్రభాతవార్త:*





నాగార్జునసాగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ప్రధాన అభ్యర్థులు కుటుంబాల సమేతంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. హిల్‌కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి కుటుంబ సమేతంగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్ హాలియాలో కుటుంబ సమేతంగా బిజెపి పార్టీ అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి కుటుంబ సమేతంగా పెద్దవూర మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాగర్ నియోజకవర్గం నుండి వివిధ పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు వారి వారి మండల కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి మొదలైన పోలింగ్ సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది.

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్





*నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త*

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు ఒక్కొక్కరుగా కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన అర్ధ గంట తరువాత కేంద్రాలన్నీ ఓటర్లతో నిండిపోయాయి. గత ఎన్నికల పోలింగ్‌ను పరిశీలిస్తే ఈసారి ఎక్కువ శాతం మంది ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని ఓటు వేశారు. దీంతో పోలింగ్ శాతం పెరిగింది. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలోని 15 గ్రామపంచాయితీలలో 23,989 మంది ఓటర్లు ఉన్నారు. మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రం రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. దీంతో అధికారులు మండలంలో ఎంత శాతం పోలింగ్ నమోదైందో తెలియరాలేదు. అధికారులు కూడా నమోదు శాతాన్ని నిర్ణయించలేకపోయారు. ఓటర్లందరినీ పోలింగ్ కేంద్రాలకు రప్పించడంలో వివిధ పార్టీల అభ్యర్థులు సఫలీకృతమయ్యారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో అధికారులు పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే పోలింగ్ శాతం పెరిగిందని చెప్పవచ్చు. ఎంతో మంది ఓటర్లు ఉదయాన్నే వచ్చి ఓటు హక్కు వినియోగించుకుని తమ తమ పనులకు వెళ్లిపోయారు. ఉదయం 11 గంటల తరువాత పోలింగ్ ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల తరువాత కూడా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉండడంతో గేట్లకు తాళాలు వేసి ఓట్లు వేయించారు. సమయం దాటిన తరువాత ఇతరులను కేంద్రాల్లోకి అనుమతించలేదు. దీంతో ఆరు గంటల వరకు కూడా మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొనసాగింది. అదనపు పోలీస్ బలగాలను మండలానికి కేటాయించడంతో కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు నిఘా ఉంచగా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్‌ను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో కొత్త వారిని ఎవరినీ పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఓటర్లను కూడా స్లిప్‌లు చూపిస్తేనే కేంద్రాల్లోకి అనుమతించారు. వృద్ధులు సైతం పలువురి సహాయంతో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓట్లు వేశారు. వాహనాల్లో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించకుండా అధికారులు నిఘా ఉంచారు. తహసీల్దార్ హేమామాలిని, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఈవిఎంలను ఆయా రూట్లలో గట్టి బందోబస్తుతో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

# ధర్మపురి నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతం

**- 77.50 శాతం పోలింగ్ నమోదు**

ధర్మపురి,ప్రభాతవార్త :





అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.ధర్మపురి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించి 2,22,6880 ఓట్లు ఉండగా పోలింగ్ 77.50 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.ఓటు వేయడానికి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమయం కేటాయించగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓపికతో గంటల కొద్ది ఓపికతో క్యూలైన్లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ధర్మపురిలోని 39వ పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గంటల నుండి 7.32 వరకు మొరాయించగా కొంత సమయం ఓటింగ్ ప్రక్రియ నిలిచిపోయింది.ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగిం చుకోగా,మరికొన్ని కేంద్రాల్లో సాయంత్రం 5 గంటల వరకు సైతం ఓటు వేయడానికి క్యూలైన్‌లో బారులు తీరారు.నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతి, యువకులు,పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఉత్సా హంగా,తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.ధర్మపురి నియోజక వర్గంలో 15 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, బారాసా,కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ ఉంటుండగా,ఎవరికి వారు తమ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

# గూడూరులో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**రాత్రి 8 గంటల వరకు కొనసాగిన పోలింగ్**

**84 శాతం పోలింగ్ నమోదు**

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త





గూడూరు మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. కొన్ని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగడంతో అక్కడ రాత్రి 8 గంటల వరకు ఓటింగ్ జరిగింది. మండలంలోని 39 గ్రామపం చాయతీల పరిధిలో 51 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగగా ఉదయం నుండి ఓటర్ల రద్దీ కొనసాగింది. దాదాపు చాలా వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసే సమయానికే ఓటింగ్ ప్రక్రియ పూర్తి కాగా మండలంలోని మట్టెవాడ, అయోధ్యాపురం, పొనుగోడు, గుండెంగ గ్రామాల్లోని 7 పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 8 గంటల వరకు ఓటర్లు ఓపికగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్దులు, వికలాంగులు కూడా పలు చోట్ల నేరుగా ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. మండలంలో మొత్తం 46591 మంది ఓటర్లకు గాను గురువారం జరి గిన పోలింగ్ ప్రక్రియలో 39 487 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియో గించుకోగా 84శాతం ఓ టింగ్ నమో దైనట్లు అధి కారులు తెలిపారు. మండలంలో జరిగిన పోలింగ్ ప్రక్రియను బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులతో పాటు బరిలో ఉన్న ఇతర అభ్యర్థులు కూడా పరిశీలించారు. అదేవిధంగా మంత్రి సత్యవతి రాథోడ్ కూడా మండలంలో పర్యటించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏజెన్సీ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాల బందోబస్తు మధ్య పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువతీయువకులు తొలిసారిగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఉత్సాహంగా పోటీ పడ్డ దృశ్యాలు కనిపించాయి.

# ప్రశాంతంగా పోలింగ్

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సమయం ముగిసిన తర్వాత కూడా ఓటర్లు బారులు తీరారు. సాయం దాటినప్పటికి ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. అక్కడక్కడా ఈవీఎం మిషన్లు మొరాయించడంతో ఓటర్లు నిరీక్షించాల్సి న పరిస్థితులు ఎదురయ్యాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరకాల పట్టణంలో పాటు నడికూడ, ఆత్మకూరు, దామెర గీసుకొండ సంగెం, పరకాల మండలాల్లో ఆయా గ్రామాల్లో పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పూట పోలింగ్ మందకోటిగా జరిగినప్పటికి మధ్యాహ్నా సమ యంలో ఓటింగ్ శాతం పెరిగింది. సాయంత్రం మళ్లీ పుంజుకుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు మంచినీరు, నీడ సౌకర్యం కల్పించారు.

**బారులు తీరిన ఓటర్లు...**

ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు పోలింగ్ మందకోటిగా సాగింది. మధ్యాహ్నం 12 నుంచి 3గంటల వరకు పుంజుకుంది. ఆ తర్వాత సాయంత్రం 4గంటలకు కొంత ఊపందుకుంది. కొంత మంది సాయంత్రం సమయంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణ ప్రాంతం కంటే గ్రామీణ ప్రాంతంలోనే అధిక శాతం ఓటు నమోదైనట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు స్వచ్ఛందంగా కేంద్రాలకు చేరుకొని తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు బారులు తీరారు.

**ఆకట్టుకున్న మోడల్ కేంద్రాలు....**

పట్టణంలో మాదారం కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఓటర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శుభకారాల్లో ఏర్పాటు చేసేలా స్వాగత తోరణాలు, గ్రీన్ కార్పెట్ వేసి ఓటర్లను సాధరంగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా కుర్చీలు వేశారు. చిన్నపిల్లలు ఉన్న తల్లులు కోసం మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా ఓటర్లకు, చిన్న పిల్లలకు స్నాక్స్, బిస్కెట్లు తినుబండారాలను అందజే శారు. వీరు ఓటు వేసే సమయంలో అంగన్‌వాడీ ఆయాలు చిన్నారలను ఆడిపించారు. వికలాం గుల కోసం వీల్ చైర్లు ప్రత్యేకంగా ఇంటి నుంచి తీసుకురావడానికి వాహనాలను సమకూర్చారు.

**పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు...**

పరకాల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించాయి. పరకాల మండలం, సీతారాంపురం గ్రామంలో గల పోలింగ్ కేంద్రంలో దాదాపు 45 నిమిషాలు ఈవీఎం పనిచేయలేదు. పట్టణంలోని 59వ బూత్‌లో కొంత సేపు మొరాయిచింది.

# ధర్మపురి వార్త



## గొల్లపల్లి మండలంలో బారులు తీరిన ఓటర్లు

**-మొదటిసారి ఓటు వేసిన యువకులు**

**-ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలాల్లో ప్రశాంత వాతా వరణంలో ఒకటి రెండు చోట్ల మినహా గొల్లపల్లి మండల కేంద్రం లో,మండలంలోని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.18 సంవత్సరాలు నిండిన యువకులు మొదలుకొని పండు ముసలివాళ్లు కూడా తమ ఓటు హక్కును పోలింగ్ కేంద్రం వద్ద పెద్ద క్యూలైన్లను లెక్కచేయకుండా సమన్వయం



పాటిస్తూ ముఖ్యంగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు వికలాం గులు యువకుల సహాయంతో క్యూలైన్ ఎంత ఉన్న లెక్కచేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తమకు ఇచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలని తమకు ఇచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలని కొత్తగా ఓటు హక్కు వచ్చిన నూతన ఓటర్లు,మహిళలు,పురుషులు తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేశారు.ఈసారి ఓటరు దేవుడు ఎవరికి పట్టం కట్టాడు...?ఏ పార్టీ అధికారంలోకి రానుంది? అన్నది తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సిందే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసింది.ఈ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అభ్యర్థుల భవితవ్యం ఈవిఎం బాక్సుల్లో నిక్షిప్తమైంది.డిసెంబర్ 3న ఫలితం వెలువడనుంది.తెలంగాణలో హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారు.? కెసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తారా? తెలంగాణ ప్రజలు మార్పు కోరుకోని కాంగ్రెస్‌కు ఓటు వేశారా? పోరుగడ్డలో బిజెపి గెలవబోతున్న స్థానాలెన్ని? ప్రజా తీర్పు ఏ విధంగా ఉండనుంది.? అనేది ఆసక్తికరంగా మారింది అంటున్నారు. విశ్లేషకులు.

## గంగారం మండలంలో 90శాతం పోలింగ్

గంగారం, నవంబర్ 30, ప్రభాతవార్త

మారుమూల ఏజెన్సీ ప్రాంతం లోని గంగారం మండలం లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురు వారం ప్రశాంతంగా జరిగి ంది. మండలంలో 90శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఈ మండలంలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పోలింగ్ ముగిసే సమయానికి 8820 మంది ఓటర్లకు గాను 7983 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా రామవరం, పందెం గ్రామాల్లో 96 శాతం ఓటింగ్ నమోదుకాగా అత్యల్పంగా కోమట్లగూడెంలో 86శాతం పోలింగ్ నమోదైంది అన్ని పోలింగ్ కేంద్రాల్లో గురువారం పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికే ఓటర్లు బారులు తీరారు. అయితే ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడం విశేషం. మండలంలో 4387 మంది మహిళా ఓటర్లు ఉండగా అందులో 4024 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషుల విషయానికొస్తే 4432 మందికి గాను 3959 మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు.

# తరిగొప్పులలో 85.5శాతం పోలింగ్ నమోదు



**తరిగొప్పుల, నవంబరు 30 (ప్రభాతవార్త) :** తరిగొప్పుల మండలకేంద్రంలోని అన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. అధికసంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువతీ యువకులు ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపించారు. గ్రామాల వారీగా తరిగొప్పుల మండలంలో మొత్తం 4,117ఓటర్లు ఉండగా 3,521మంది ఓటుహక్కు వినియోగించుకోగా 85.5శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గ్రామాల వారిగా ఓటర్ల పోలింగ్ వివరాలు ఈవిధంగా ఉన్నాయి... అంకుషాపురంలో 1365ఓటర్లకు 1178మంది ఓటును వినియోగించుకోగా 86.3శాతం నమోదు అయ్యింది. అక్కరాజుపల్లిలో 1016 మంది ఓటర్లకు 936మంది ఓటు వినియోగించుకోగా 92శాతం నమోదు, అబ్దుల్‌నాగారంలో 1142ఓటర్లకు, 1051మంది ఓటువేయగా 92శాతం నమోదు, మరియాపురంలో 359 మంది ఓటర్లకు 300ఓటు వినియోగించుకోగా 83.56శాతం, కొత్తతండాలో 319మంది ఓటర్లకు గాను 303ఓట్లు పోల్‌కాగా 95శాతం నమోదు, వాచ్యతండాలో 567మంది ఓటర్లకు 522మంది ఓటువేయగా 92శాతం, బొంత గట్టునాగారంలో 791మంది ఓటర్లకు 751ఓటు వేయగా 95శాతం, బోజ్యాతండాలో 571ఓటర్లకు 544ఓటువేయగా 96శాతం నమోదు అయ్యింది. సోలిపురంలో 1265మంది ఓటర్లకు గాను 1030మంది ఓటువేయగా 81శాతం నమోదు, మాన్సింగ్‌తండాలో 407మంది ఓటర్లకు 364ఓటు వేయగా 89శాతం నమోదు, పోతారంలో 1030మంది ఓటర్లకు గాను 947ఓటు వేయగా 92శాతం, బొత్తలపర్రెలో 1358మంది ఓటర్లకు గాను 1221ఓటు వేయగా 89.9శాతం నమోదు, నర్సాపూర్‌లో 1047మంది ఓటర్లకు 960మంది ఓటువేయగా 91.6శాతంగా పోలింగ్ నమోదు అయినట్లు సెక్టోరియల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలియచేశారు.

## మూడోసారి సీఎంగా కేసీఆర్‌కు పట్టం కట్టనున్న తెలంగాణ ప్రజలు

-మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు పొన్నాల లక్ష్మయ్య



**రఘునాథపల్లి, నవంబరు 30 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్‌కు యావత్తు తెలంగాణ ప్రజలు మూడోసారి పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గురువారం జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా పొన్నాల లక్ష్మయ్య మండలంలోని ఖిలాషాపురం స్వగ్రామానికి వచ్చి సతీసమేతంగా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం రిటైర్డుఉపాధ్యాయుడు దుబ్బాక ఉత్తరయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థీవదేహానికి పొన్నాల పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్లకుమార్ గౌడ్, వారాల రమేష్, మల్లాపురం లక్ష్మయ్య, జిట్టే వీరస్వామి, కట్లసదానందం, కావటి రాజయ్య, ముప్పిడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికలు

**జఫర్‌గడ్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** జఫర్‌గడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు, అధికారులు, పోలీసులు రాజకీయ పార్టీల నాయకులు ఊపిరిపీల్చుకున్నారు. ఉదయం 7గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికలు పలు గ్రామాల్లో ఐదుగంటల వరకే ముగిసాయి. కాగా, ఓబులాపూర్ ఉప్పుగల్, తీగారం గ్రామాల్లో ఓటర్లు అధికసంఖ్యలో ఉండడంతో ఐదుగంటల లోపు గేటులోపలికి వచ్చిన వారికి ఓటింగ్ అవకాశాన్ని అధికారులు కల్పించారు. అదేవిధంగా సాగరం గ్రామంలో గంటసేపు ఈవీఎం మొరాయించడంతో మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో 12గంటల వరకు ఓటర్లు తక్కువసంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా ఓటుహక్కు పొందిన వారు సంతోషంతో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వికలాంగులకు వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వరకు ఆటోలను ఏర్పాటు చేశారు. బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు మండలంలోని సూరారం, తీగారం గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటుచేశారు. స్థానిక ఎస్ఐ మహేందర్ అన్ని గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

## పోలింగ్‌కేంద్రాల్లో ఎన్నికల సరళిని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



**బచ్చన్నపేట, నవంబరు 30 (ప్రభాతవార్త) :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం బచ్చన్నపేట మండలకేంద్రం లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని సెంట్రల్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి పాల్గొన్నారు.

– ఓటుహక్కు వినియోగించుకున్న బోడకుంటి..: బచ్చన్నపేటలో తన ఓటుహక్కును మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడకుంటి వెంకటేశ్వర్లు వినియోగించుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ జడ్పీచైర్మన్ ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్



**దేవరుప్పుల, నవంబరు 30 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలం లకావత్ తండా గ్రామానికి చెందిన మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు దేవరుప్పుల మండలంలోని తన స్వగ్రామం మాదాపురం గ్రామ ఉన్నత పాఠశాల పోలింగ్‌కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోదాలు నిర్వహించిన ఫ్లయింగ్‌స్క్వాడ్



**పాలకుర్తి, నవంబరు 30 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డబ్బు ఉందనే సమాచారంతో పాలకుర్తి పోలీసులు, ఫ్లయింగ్‌స్క్వాడ్ పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించినట్లు సమాచారం.

## పోలింగ్‌బూత్‌ను పరిశీలించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి, నవంబరు 30 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి మంత్రి.

## ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి



**జనగామ టౌన్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023లో జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తన ఓటును వినియోగించుకున్నారు. గురువారం జనగామ పట్టణంలోని ప్రెస్టన్ కాలేజీలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 272లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య దంపతులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అదేవిధంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సతీసమేతంగా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**రఘునాథపల్లి, నవంబరు 30 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలంలో గురువారం జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 36గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 43,338మంది ఓటర్ల కాగా, పురుషులు 18,846మంది ఉండగా, మహిళలు 18,515మంది ఓటర్లు ఉన్నారు. అందులో 37,361మంది ఓటర్లు తమ ఓటుహక్కును



వినియోగించుకోగా 86.21శాతం నమోదైనట్లు ఏఈఆర్వో తహసీల్దార్ యుగేందర్ తెలిపారు. ఐతే కంచనపల్లి గ్రామంలో ఈవీఎం సుమారు స్వల్పంగా మొరాయించడంతో అంతరాయం కలిగింది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మొత్తం మీద సాధారణ శాసనసభ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిసాయి.

## కేయూ ఇయర్‌వైజ్ డిగ్రీ పరీక్షల ఫలితాల విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 30 (ప్రభాతవార్త) :** అక్టోబరు/నవంబరు నెలల్లో నిర్వహించిన డిగ్రీ మొదటి, రెండవ, మూడవ (ఇయర్ వైజ్) సంవత్సర ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు గురువారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో 81శాతం, బీబీఎంలో 89శాతం, బీకాంలో 64శాతం, బీఎడ్‌సీలో 64శాతం, ఎంపీసీలో 72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడటం సరికాదు

**నర్సింహులపేట, డిసెంబర్ 30, (ప్రభాతవార్త)** అధికార పార్టీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం సరికాదని,ఇది హేయమైన చర్య అని దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ....అధికార పార్టీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు తన స్వంత వ్యక్తిగత డ్రైవర్‌పై మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో దాడులకు పాల్పడటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను ప్రోత్సహిస్తున్న రెడ్యానాయక్ ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

# అయ్యప్ప దేవాలయంలో మహాన్నదానం



**నర్సంపేట, నవంబర్ 30, (ప్రభాతవార్త)** నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో మండలపూజా మహోత్సవం 14 రోజు కొనసాగింది. ఆలయ గురుస్వామి గందె సంజీవరావు సుజాత, డాక్టర్ గందె వెంకటేశ్వర్లు కావ్య దంపతులు కుమార్తె 21వ రోజు సందర్భంగా దాతలుగా చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, జరుపగా నైవేద్యం సమర్పించి మాలదర స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఆలయ సేవలో ఉన్నత స్థాయిలో గురుస్వామిగా కొనసాగుతూ ఈ రోజు అన్నదానంలో పాల్గొని భక్తులకు నైవేద్యం సమర్పించినందుకు గురుస్వాములను అభినందించారు. ప్రతి భక్తుడు ఆలయ అభివృద్ధిలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, శింగికొండ వేణుగోపాల్‌గుప్తా, బండారుపల్లి చెందారావు, శ్రీరాముల కార్తిక్, భూపతి రాజశేఖర్, భరత్, ఆలయ అర్చకులు కార్యవర్గ సిబ్బంది గుమస్తాలు, వంటశాల బృందం రామస్వామి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మూడు పార్టీల అభ్యర్థులు







**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేసిన ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు పాడి కౌశిక్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఒడితల ప్రణవ్‌బాబులు ఉదయం 7గంటలకు నియోజకవర్గం నలుమూలాల పోలింగ్ ప్రారంభమైనప్పటికి అభ్యర్థులు మా త్రం జ్యోతిష్కులు చెప్పిన ముహుర్త సమయాలలోనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన సతీమణి శాలినిరెడ్డిలు వీణవంకలోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకోగా, కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సెంట్రల్ ప్రైమరీ స్కూల్‌లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, ఆయన సతీమణి ఈటల జమునలు ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు, భార్య మృణాళిని, తల్లిదండ్రులతో కలిసి సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు పార్టీల అభ్యర్థులు ఓటు హక్కు వినియో గించుకునే సమయంలో ముగ్గురు మూడు చోట్ల ఉత్సాహ భరితంగా ప్రజలకు దర్శన మిచ్చారు. ఓట్లు వేయడానికి వచ్చి క్యూలైన్‌లో నిలిచిన ఓటర్లకు రెండు చేతుల అభివాదం చేసారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్, పాడి కౌశిక్‌రెడ్డి, ఒడితల ప్రణవ్‌బాబులు ఓట్లు వేసి బయటకు వచ్చిన అనంతరం వేలికి ధరించిన సీరా చుక్క చూపుతూ నియోజకవర్గ ఓటర్లకు ఎన్ని పనులు ఉన్న రాజ్యాంగబద్దంగా చట్టం కల్పించిన ఓటు హక్కును బయటకు వచ్చి స్వేచ్ఛయుత వాతవరణంలో ఓటు వేయాలని నియోజకవర్గంలోని ఓటర్లకు పిలుపునిచ్చారు. 5సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అనంతరం అభ్యర్థులు నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో పలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మూడు పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ధీమాతో ఉత్సాహంగా కనిపించారు. కమలాపూర్‌లో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఇక్కడ హుజురాబాద్‌లో, అక్కడ గజ్వేల్‌లో రెండు చోట్ల విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వాహణ జరిగింది

- రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్,రామగిరి,,పాలకుర్తి మండలాల్లో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వాహణ చేయటం జరిగిందని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మంథని డివిజన్‌లో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని ఎన్నికల ప్రక్రియలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిస్టమైన భద్రతా ఏర్పాట్లను చేయటం జరిగిందన్నారు. పోలీసు అధికారులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించారని ఆమె తెలిపారు. ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛాయత వాతావర్ణంలో వినియోగించుకున్నారని పోలీసు సిబ్బంది వారికి భ ద్రత కల్పిస్తూ పోలింగ్‌కేంద్రాల వద్ద అవసరమైన భద్రతనుఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్‌రావు, మంథని సిఐ సతీష్ తదితరులు ఉన్నారు.

# మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







- రాత్రి 8గంటలవరకు పోలింగ్ కేంద్రాల్లోనే ఓటర్లు
- పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కలెక్టర్, సీపీ
- నూతనోత్సాహంతో ఓటు వేసిన కొత్త ఓటర్లు

**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరిగిన పోలింగ్‌లో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓట్లు వేశారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసిను పోలింగ్ బూత్‌లో ఉన్న ఓటర్లు రాత్రి 8గంటల వరకు క్యూలైన్లలో ఉండి ఓటు వేశారు. సమస్యాత్మక నియోజకవర్గం జాబితాలో ఉన్న మంథని నియోజవర్గంలో ఒక గంట ముందుగానే పోలింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం ముగించింది. కొత్తగా ఓటర్లుగా నమోదైన వారు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేశారు. అదేవిధంగా వృదు ్దలు, వికలాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్లు అందుబాటులో ఉంచటంతో వారు వీల్‌చైర్ ద్వార పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓట్లు వేశారు. మంథని పట్టణంలోని బాలిక పాఠశాలలో జరిగిన పోలింగ్‌లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చిన్న పాటి గొడవ జరిగింది పోలీసులు దానిని సద్దుమణిగించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద బిఆర్‌ఎస్ కార్యకర్త, కాంగ్రెస్ కార్యకర్త మధ్య గొడవ జరుగగా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని గొడవ జరుగ కుండా చూసారు. మంథని నియోజకవర్గం పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి, మల్హార్, కాటారం, మహాదేవపూర్ , పలిమెల, మహాముతా ్తరం మండలాల్లో నుండి పోలింగ్ కేంద్రాల ద్వార ఈవిఎం లు అర్ధరాత్రి వరకు కౌంటింగ్ కేం ద్రమైన రామగిరి మండలం జెఎన్‌టియు కళాశాలకు చేరుకున్నాయి. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఈవిఎంలను తరలించారు. మంథని మండలంలో రామగుండం సీపీ రెమా రాజెశ్వరి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ నియోజకవర్గంలోని మంథని డివిజన్‌లో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాటారం మండలం ధన్‌వాడ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఎస్‌పి అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా నూతంగా ఓటు హక్కును వినియోగించుకునే యువకులు హైదరాబాద్ తదితర ప్రాంతాల వారు మంథని నియోజకవర్గానికి చేరుకుని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కొంతమంది ఓటు లేకపోవటంతో వారు నిరాశకు గురైనారు. ఏదిమైన సమసా ్యత్మంక నియోజకవర్గమైన మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగియటంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖనిలోని సెక్రేడ్ హార్ట్ హైస్కూల్, పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మంథని నియోజక వర్గంలోని మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీసు అధికారులతో కలిసి గురువారం సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరిగిందని, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు అందరూ పోలీసు వారి సూచనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించడం జరిగిందని, ప్రజలు అందరూ వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని సిపి తెలిపారు. సిపి వెంట గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు, మంథని సిఐ సతీష్, పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్, చెన్నూర్ రూరల్ సిఐ విద్యా సాగర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

- పటిష్ట బందోబస్తు మధ్య ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ ముగిసింది అని ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్‌శాఖ 3000 మంది పోలీస్,కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు.పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవిఎంలను పటిష్ట బందోబస్తు మధ్య రిసెప్షన్ సెంటర్ నుంచి స్ట్రాంగ్ రూమ్ అయిన విఆర్‌కె కాలేజికి తరలించడం జరిగిందని అన్నారు.కేంద్ర బలగాలు బిఎస్‌ఎఫ్,రాష్ట్ర సాయుధ బలగాలు,సివిల్ పోలీస్ అధికారులు,సిబ్బందితో స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాటు చేసామన్నారు.



# స్ట్రాంగ్ రూమ్ సెంటర్ వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విఆర్‌కె కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్స్,స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత పరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు.పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవిఎంల భద్రతకై నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు,కౌంటింగ్ హాల్‌ల వద్ద పూర్తిస్థాయిలో అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.వీటి భద్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించామన్నారు. విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేశారు.ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు.